Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 134 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 23-05-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# నా నరాల్లో రక్తం కాదు..
# సింధూరం మరుగుతోంది..

- 23 నిమిషాల్లోనే ముక్కలు ముక్కలు చేశాం: ప్రధాని మోదీ
- పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని
- సింధూరం తూటాగా మారితే ఏమవుతుందో చూపించామని వెల్లడి
- రాజస్థాన్‌లోని బికనీర్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌పై మరోసారి తీవ్రస్తాయిలో ఫైర్ అయ్యారు. ఏప్రిల్ 22న జరిగిన దాడికి జవాబు కేవలం 22 నిమిషాల్లోనే ఇచ్చామన్నారు. 9 పెద్ద ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశామని.. మన ఆడబిడ్డల సింధూరం తుడిచేస్తే ఏం జరుగుతుందో మన శత్రువులతో పాటు ప్రపంచానికి కూడా తెలిసొచ్చిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌పై మరోసారి తీవ్రస్తాయిలో ఫైర్ అయ్యారు. ఏప్రిల్ 22న జరిగిన దాడికి జవాబు కేవలం 22 నిమిషాల్లోనే ఇచ్చామన్నారు. 9 పెద్ద ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశామని.. మన ఆడబిడ్డల సింధూరం తుడిచేస్తే ఏం జరుగుతుందో మన శత్రువులతో పాటు ప్రపంచానికి కూడా తెలిసొచ్చిందన్నారు. మన మహిళల సింధూరం తుడిచేందుకు వచ్చిన వాళ్లను మట్టిలో కలిపేశామన్నారు మోదీ.

భారత్ మౌనంగా ఉంటుందనుకున్న వాళ్లు ఇప్పుడు భయపడుతున్నారన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని ప్రధాని మోదీ.. రాజస్థాన్‌లోని బికనేర్‌లో జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు. భారత్‌ది కేవలం ఆక్రోశం మాత్రమే కాదన్నారు ప్రధాని మోదీ. ఇది సమర్థ భారత్ రౌద్ర రూపమని.. ఇదే నవ భారతమని తెలిపారు. పాకిస్తాన్‌తో ఎలాంటి చర్చలు ఉండవన్నారు మోదీ.

ఒకవేళ చర్చలు జరిగితే కేవలం పీవోకే (పాక్ ఆక్రమిత కాశ్మీర్) మీదే జరుగుతాయని స్పష్టం చేశారు. పాక్‌కు చుక్క నీటిని కూడా వదిలేదిలేదన్నారు. ప్రపంచంలోని ఏ శక్తి ఈ విషయంలో మనల్ని ఆపలేదని స్పష్టం చేశారు. “నా నరాల్లో రక్తం కాదు, సింధూరం మరుగుతోంది” అని మోదీ ఉద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ ఐక్యంగా ఉంది. పహల్గామ్ దాడి తూటాలు 140 కోట్ల మంది భారతీయుల గుండెల్లో గుచ్చుకున్నాయని.. ఈ ఘటనతో దేశ ప్రజల రక్తం మరిగిపోయిందని మోదీ పేర్కొన్నారు. త్రివిధదళాలకు తమ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు.

సమర్థవంతంగా త్రివిధదళాలు పాక్‌ను చావుదెబ్బ కొట్టాయని మోదీ పేర్కొన్నారు. సాయుధ దళాలకు ఇచ్చిన స్వేచ్ఛా హస్తం ఫలితంగా మూడు రక్షణ దళాలు, సైన్యం, నావికాదళం, వైమానిక దళం కలిసి వచ్చాయి..

చివరకు పాకిస్తాన్ భారత శక్తికి మోకరిల్లాల్సి వచ్చిందన్నారు. తన మైండ్ కూల్ గా ఉన్నా.. రక్తం మరుగుతూ ఉంటుందని.. ఈ విషయాన్ని పాక్ మరిచిపోవద్దని హెచ్చరించారు. భారతదేశం ఉగ్రవాద దాడి జరిగితే.. ప్రతీకారం బలంగా

మిగతా 2లో



## జమ్మూలో ఎన్ కౌంటర్ - ముగ్గురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్ :** ఉగ్రవాదానికి అడ్డాగా మారుతున్న జమ్మూ కాశ్మీర్ లో ఆపరేషన్ ట్రాషి పేరుతో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.. దీనిలో భాగంగా పోలీసులు, బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేటి ఉదయం ఇంట్లో నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే పక్కా సమాచారంతో ఆ ఇంటిని చుట్టు ముట్టాయి భద్రతా దళాలు. దాదాపు 4 గంటల పాటు ఇరు వర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ జమ్మూ కాశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లాలోని సింగ్‌పోరా (చత్రూ) ప్రాంతంలో జరిగింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం , జమ్మూ కాశ్మీర్ పోలీసులు, సిఆర్పీఎఫ్ సంయుక్తంగా పాల్గొన్నాయి. ఈ ఎన్ కౌంటర్ లో హతమైన ఉగ్రవాదులకు లష్కర్-ఎ-తొయిబా, జైష్-ఎ-మొహమ్మద్ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నట్లు భావిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లోని ఛత్రులోని సింగ్‌పోరా ప్రాంతంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. సింగ్‌పోరా ప్రాంతంలో నలుగురు ఉగ్రవాదులు నక్కినట్లు భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. వెంటనే ఉగ్రవాదులు, భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో రెండు వైపుల నుండి కాల్పులు కొనసాగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో భారత సైన్యం, పోలీసుల సంయుక్త ఆపరేషన్ కొనసాగుతోంది. గురువారం(మే 22) సింగ్‌పోరా చత్రూలో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలోని చత్రూలోని సింగ్‌పోరా ప్రాంతంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ‘ఆపరేషన్ ట్రాషి’ అనే కోడ్‌నేమ్‌తో ఈ ఉమ్మడి ఆపరేషన్ జరిగింది. కాల్పులు జరిగిన తర్వాత అదనపు దళాలను మోహరించారు. ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ లో ఒక పోస్ట్‌లో తెలిపింది. దసింగ్‌పోరా చత్రోలో రెండో పారా దళాలు, ఆర్మీకి చెందిన 11, 7వ అస్సాం రైఫిల్స్,

మిగతా 2లో



## బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి: బండి సంజయ్

- లేఖలు రాసి దులుపుకోవడం కాదు బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి
- జమ్మికుంట-రైల్వే స్టేషన్ ను “అమృత్ భారత్”లో చేరుస్తాం
- కరీంనగర్-హసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం రూ.1480 కోట్ల వ్యయమవుతుందని డీపీఆర్ సిద్ధమైంది
- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా(ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం

2లో

## లిక్కర్ స్కామ్ చంద్రబాబు సృష్టే - జగన్



**తాడేపల్లి :** వైసీపీ హయాంలో లిక్కర్ విషయంలో ఎలాంటి తప్పు జరగలేదని తేల్చేశారు మాజీ ముఖ్యమంత్రి జగన్. ఆయనకు ఆయనే క్లీన్‌చిట్ ఇచ్చుకున్నారు. తప్పంతా చేసింది చంద్రబాబు ప్రభుత్వమేనని ఎదురుదాడి చేశారు.. తాడేపల్లిలోని ఆయన నివాసంలో నేడు మీడియాతో మాట్లాడుతూ, భయపెట్టి, బెదిరించి తప్పుడు సాక్షాలు సృష్టించి అరాచకంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం తనను బెదిరిస్తుందని చెబుతూ ఏపీ బేవరేజెస్ మాజీ ఎంపీ వాసుదేవరెడ్డి హైకోర్టులో మూడుసార్లు పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2014-19 మధ్యకాలంలో లిక్కర్ స్కామ్‌లో చంద్రబాబు బెయిల్‌పై ఉన్నారంటూ కొత్త విషయాన్ని బయటపెట్టారు. బేవరేజెస్ కార్యకలాపాలకు రాజ్ కసిరెడ్డికి

మిగతా 2లో

## ప్రతీ రోజు కరీంనగర్ నుంచి తిరుపతికి రైలు వేయాలి: పొన్నం



**కరీంనగర్:** తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు రైల్వే శాఖ మంత్రిగా మమతా బెనర్జీ ఉన్నప్పుడు ఈ స్టేషన్ ను మార్పు చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్ లలో తెలంగాణ నుండి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి

మిగతా 2లో

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా విలాసవంత జీవితం..



2లో



2లో

## భారీ వర్షాలు.. 24 గంటల్లోనే 34 మంది మృతి

## ఉన్న డిక్లరేషన్ కే దిక్కు లేదు.. ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు?: కెటిఆర్



2లో

# నా నరాల్లో రక్తం కాదు.. సిందూరం మరుగుతోంది..

తీర్చుకుంటామని.. వదిలిపెట్టమని పేర్కొన్నారు.మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి నేడు వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా బికనీర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు.

ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ వెల్లడించారు . ఆపరేషన్ సిందూర్ ద్వారా మన త్రివిధ దళాలు పాక్ ను మోకాళ్ల మీద నిలబెట్టాయని అన్నారు. ఇక పాకిస్తాన్ కుట్రలు నడవనన్నారు. ఇకపై ఉగ్రవాద దాడి జరిగితే భారత్ సమాధానం ఇలాగే ఉంటుందని, శత్రువుల న్యూక్లియర్ బాంబు దమ్కీలకు భయపడేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

మన వైపు వచ్చినప్పుడల్లా భారత్ దే గెలుపు అని ఇది పాత భారత్ కాదని ఇది నయా భారత్ అన్నారు. శత్రువులను ఎలా మట్టుబెట్టాలో ఇప్పుడు మన సైన్యమే డిసైడ్ చేస్తుందని అందుకు తమమా ప్రభుత్వ త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని చెప్పారు. పాక్ కుట్రల్ని ప్రపంచమంతా తెలిపేందుకు మన ఎంపీలు బయల్దేరారన్నారు. పాక్ నిజస్వరూపాన్ని ప్రపంచానికి చూపిద్దామన్నారు. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం అని ఈ ఆపరేషన్ ఆక్రోశం కాదని సమర్థ భారత రౌద్ర రూపం అన్నారు. భారత్ ను ఎప్పటికి తలదించుకోనివ్వనని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఆధునిక మౌలిక సదుపాయల కోసం కొనసాగుతున్న మహాయజ్ఞం దేశంలో గడిచిన 12 ఏళ్లుగా ఆధునిక మౌలిక సదుపాయలు కల్పించే మహా యజ్ఞం జరుగుతోందని ప్రస్తుతం భారత్ లో ఎటువైపు వెళ్లినా అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయని ప్రధాని అన్నారు. మౌలిక సదుపాయల రంగంలో గతంలో ఖర్చు చేసిన దానికంటే ఆరు రేట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇవాళ మోడీ ప్రారంభించిన రైల్వే స్టేషన్లలో తెలంగాణలోని బేగంపేట, కరీంగనర్, వరంగల్, ఏపీలోని సూళ్లూరుపేట స్టేషన్లు కూడా ఉన్నాయన్నారు. అమృత్ భారత్ స్టేషన్లను ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిర్మించామని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్ ను కాకతీయ రాజుల ఆర్కిటెక్చర్ శైలిలో నిర్మించామని చెప్పారు. కర్ణిమాత ఆశీర్వాదం తీసుకుని ఇక్కడికి వచ్చానని కర్ణిమాత ఆశీర్వాదంతో భారత్ అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందన్నారు.

కశ్మీర్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తున్నామన్నారు. ముంబయి లో అటల్ సేతు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ప్రధాని. తమిళనాడులో పంబన్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. బ్రాడ్ గేజ్ మార్గాల్లో మానవరహిత క్రాసింగ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 30 వేల కిలోమీటర్లకు పైగా కొత్త రైలు మార్గాలు వేయించామన్నారు. దేశంలో 70 మార్గాల్లో వందే భారత్ ట్రైన్లు నడుస్తున్నాయని దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ కోసం అడుగులు పడుతున్నాయని చెప్పారు. త్వరలోనే ఆ రైలు పరుగులు తీస్తుందని అన్నారు మోదీ.పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశామని తెలిపారు.'ఏప్రిల్ 22 నాటి దాడికి ప్రతిస్పందనగా మే 7న చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులకు చెందిన 9 అతిపెద్ద స్థావరాలను 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం. సిందూరం తుపాకీ మందుగా మారితే ఏం జరుగుతుందో శత్రువులకు చూపించాం" అని ప్రధాని మోదీ చెప్పారు.

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ ప్రతీకార చర్యలో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయని ఆయన పేర్కొన్నారు.

"నా నరాల్లో రక్తం కాదు, సిందూరం మరుగుతోంది" అని మోదీ ఉద్ఘాటించారు. "ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ ఐక్యంగా ఉంది. పహల్గామ్ దాడి తూటాలు 140 కోట్ల మంది భారతీయుల గుండెల్లో గుచ్చుకున్నాయి. మేం ఉగ్రవాదపు గుండెల్లోనే దెబ్బకొట్టాం. ప్రభుత్వం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చింది. మన సాయుధ దళాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి" అని ప్రధాని వివరించారు.

ఈ కార్యక్రమానికి ముందు, ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన దేష్నోక్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే, బికనీర్-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలుకు పచ్చజెండా ఊపారు. అనంతరం దేష్నోక్‌లోని ప్రసిద్ధ కర్ణిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

# లిక్కర్ స్కామ్ చంద్రబాబు సృష్టే - జగన్

సంబంధం ఏంటని ప్రశ్నించారు. అప్పటి ప్రభుత్వం సలహాదారుల్లో ఆయన కూడా ఒకరన్నారు. కేవలం రెండేళ్లు మాత్రమే ఆయన పని చేశారన్నారు. కూటమికి మేలు జరిగేలా విజయసాయిరెడ్డి వ్యవహారించారని ఆరోపించారు.

విజయవాడ టీడీపీ ఎంపీతో రాజ్ కసిరెడ్డి వ్యాపారాలు ఉన్నాయంటూ కేశినేని నాని మాటలనే ప్రస్తావించారు. వారికి వ్యాపార సంబంధాలు ఉన్నాయని, పలు కంపెనీలకు డైరెక్టర్లుగా ఉన్నారని చెప్పుకొచ్చారు. తామంతా కలిస్తే గూగుల్ టేకేవర్ కు తెలీదా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు.

**మిథున్ రెడ్డిని ఇరికించారు..**ఎంపీ మిథున్‌రెడ్డికి లిక్కర్ వ్యవహారంలో ఏం సంబంధం అని అన్నారు. లోక్‌సభలో ఆయన ఫ్లోర్ లీడర్ అని చెప్పారు. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డికి ఏం సంబంధముందని ప్రశ్నించారు. దానికి సంబందించిన ఫైలుపై వారు సంతకం పెట్టలేదన్నారు.

**ఆ ముగ్గురు మంచి అధికారులు...** వైసీపీ హయాంలో పని చేసిన ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలు, పీఎస్ఆర్ ఆంజనేయలతోపాటు మరికొందరు మచ్చలేని అధికారులంటూ వారందర్నీ తీసుకొచ్చి జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో లాటరీ పేరుతో లిక్కర్ షాపులు మంత్రులు, ఎమ్మెల్యేలకు అప్పగించారని తూర్పారబట్టారు. గతంలో చంద్రబాబుపై వచ్చిన ఆరోపణలను వాటిని తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో ఎప్పుడూ చూడని బ్రాండ్లు లేవా అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే ధరలు ఎక్కడ తగ్గిస్తామని చెప్పారని, ఎక్కడ తగ్గించారని అన్నారు. ఎంఆర్పీ కన్నా ఎక్కువకు అమ్ముతున్నారని, అది స్కామ్ కాదా అని అన్నారు. 99 రూపాయలకు లిక్కర్ ఇచ్చి, దాని క్వాలిటీని తగ్గించారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు.

**మోసాలతోనే కూటమి ప్రభుత్వం**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అంతా మోసాలతో నడిచిందన్నారు జగన్. అభివృద్ధి, సంక్షేమం ఎక్కడా అమలు చేయలేదని చెప్పారు. రాష్ట్రంలో 3.8శాతం మాత్రమే గ్రోత్ కనిపిస్తోందన్నారు. ఏడాది పాలనతో ప్రజల కొనుగోలు శక్తి, పెట్టుబడులు తగ్గాయని తెలిపారు. తమ పాలనలో చివరి ఏడాది రూ.67వేల కోట్ల అప్పులు చేశామని, చంద్రబాబు ఏడాది పాలనలో రూ.81వేల కోట్ల అప్పులు చేశారని ఆయన ఆరోపించారు. గతంలో అమరావతి పనుల కోసం 2018లో టెండర్లు పిలిచారని, ఆనాడు ఖరారైన టెండర్ల విలువ అక్షరాలా రూ.41,170 కోట్లని వివరించారు మాజీ సీఎం జగన్. చంద్రబాబు పూర్తి చేసిన పనులు మినహా రూ.35 వేల కోట్లతో పనులు చేయాల్సి ఉందన్నారు. ఆ టెండర్లను రద్దు చేసి, మిగిలిన పనుల అంచనాలు అమాంతం పెంచేసి దోపిడీ చేస్తున్నారని అన్నారు.

**చంద్రబాబుకు లొంగిపోయిన విజయసాయి**

తమ పార్టీ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకి లొంగిపోయారని ఆరోపించారు జగన్. కూటమికి మేలు చేసేందుకు పదవీకాలం ఉండగానే రాజ్యసభకు ఆయన రాజీనామా చేశారన్నారు. వైసీపీకి ఎమ్మెల్యేల బలం లేదని భావించి, రాజ్యసభకు పంపదని తెలిసి రాజీనామా చేశారన్నారు. ప్రలోభాలకు లోనై ఆ సీటును అమ్మేశారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇచ్చిన స్టేట్‌మెంట్లకు ఏం విలువ ఉంటుందని అన్నారు.

**జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినం.. నిరసన కార్యక్రమాలు**

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ నిరసన గళం వినిపిస్తూనే ఉంటుందని జగన్ స్పష్టం చేశారు ఈ క్రమంలో.. ఎన్నికల ఫలితాలు వెలువడిన తేదీ జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా నిర్వహిస్తామని ప్రకటించారాయన. జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా నిర్వహిస్తాం. ఆరోజున ప్రజలతో కలిసి నిరసనలు చేపడతాం. కలెక్టర్లను కలిసి హామీల డిమాండ్ పత్రాలను సమర్పిస్తాం. చంద్రబాబు చేసిన మోసానికి నిరసనగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలంతా కలిసి రావాలని పిలుపు ఇచ్చారు.

# బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి: బండి సంజయ్

**హైదరాబాద్:** గతంలో బిఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరని ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా తమ వల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు గుప్పించారు. మాటలు కాదు%ౌ% బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ వ్యాఖ్యానించారు. ఈ రోజు దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ పున: ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు.

ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డిపిఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ పున: ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం అని, దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నామని, వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ఈ రోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 'మీకు తెలుసు గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బిఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు%ౌ% బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభ్రివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక ద్రుష్టి పెట్టారు. మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నాయి' అని బండి పేర్కొన్నారు.

మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టుల ఇవ్వడంతో 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టామని గుర్తు చేశారు. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు.

కరీంనగర్ రైల్వే స్టేషన్ గతానికి, ఇప్పటికీ ఉన్న తేడా చూడాలని, రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేశామని, స్టేషన్ రూపురేఖలే మారిపోయాయని, ఎయిర్ పోర్టును తలపిస్తోందని, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఎసి వెయిటింగ్ హాళ్లు, నాన్ ఎసి హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్‌ల ను చూస్తుంటే ముచ్చటేస్తోందని బండి ప్రశంసించారు. రాత్రిపూట ఇంకా అందంగా కన్పిస్తోందని, ప్రజలంతా ఇక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారంటే అర్థం చేసుకోవచ్చన్నారు.

వాస్తవానికి కరీంనగర్ తోపాటు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చాలని గతంలో రైల్వే మంత్రిని కోరామని, తొలుత కరీంనగర్ కు ఒప్పుకున్నారని తెలియజేశారు. వచ్చేసారి జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ పథకంలో చేర్చుతామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారని, ఆ దిశగా కృషి చేస్తామని, వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్ ఒబి నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించామని, 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డిపిఆర్ లో పేర్కొన్నారు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోందని, కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో తాను కేంద్ర రైల్వే మంత్రిని కోరానని గుర్తు చేశారు. సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదని, వారానికి రెండుసార్లు ట్రైన్ నడిపేందుకు అంగీకరించి ఆ మేరకు చర్యలు తీసుకున్నారని, సాంకేతిక ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంజయ్ తోపాటు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా విలాసవంత జీవితం..

- స్పాన్సర్ చేసింది యూఏఈ కంపెనీ! - పాక్ గూఢచర్యం కేసులో జ్యోతి మల్హోత్రాపై దర్యాప్తు ముమ్మరం
- ఆమె విదేశీ ప్రయాణాలకు నిధులపై పోలీసుల దృష్టి - యూఏఈకి చెందిన 'వెగో' ట్రావెల్ కంపెనీ స్పాన్సర్‌షిప్ ఇచ్చినట్లు వెల్లడి
- 'వెగో'కు పాకిస్థాన్‌లోనూ కార్యకలాపాలకు అనుమతి - జ్యోతి విలాసవంతమైన జీవితంపై అనుమానాలతో లోతైన విచారణ

పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిందన్న ఆరోపణలతో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆమె విలాసవంతమైన జీవనశైలి, విదేశీ పర్యటనలకు నిధులు ఎలా సమకూరాయన్న కోణంలో అధికారులు లోతుగా విచారిస్తున్నారు. తాజాగా, ఆమెకు సంబంధించిన ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది.

జ్యోతి మల్హోత్రా చేసిన కొన్ని వీడియోలకు యూఏఈ కేంద్రంగా పనిచేస్తున్న 'వెగో' అనే ట్రావెల్ కంపెనీ స్పాన్సర్‌గా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. 'వెగో' సంస్థకు అంతర్జాతీయ విమాన రవాణా సంఘం గుర్తింపు ఉంది. సింగపూర్, దుబాయ్ వంటి నగరాల్లో ఈ కంపెనీకి కార్యాలయాలున్నాయి. అంతేకాకుండా, పాకిస్థాన్‌లోనూ చట్టబద్ధంగా కార్యకలాపాలు నిర్వహించడానికి 'వెగో'కు లైసెన్స్ ఉందని సమాచారం.అయితే, ఈ సంస్థ నేరుగా పాకిస్థాన్‌కు నిధులు సమకూర్చినట్లు ఆధారాలు లేకపోయినా, గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతి మల్హోత్రా ప్రయాణాలకు స్పాన్సర్‌గా నిలవడంపై అధికారులు దృష్టి సారించారు. ఈ దిశగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రావెల్ బ్లాగర్‌గా, యూట్యూబర్‌గా గుర్తింపు పొందిన జ్యోతి మల్హోత్రా 'ట్రావెల్ విత్ జో' పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. ఈ ఛానెల్ ద్వారా ఆమె ఇండోనేషియా, బ్యాంకాక్ వంటి దేశాల్లో పర్యటించిన వీడియోలను పోస్ట్ చేసింది. ఆమె ఛానెల్‌కు సుమారు 4 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నప్పటికీ, ఆమె అనుభవిస్తున్న విలాసవంతమైన జీవితం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలోనే ఆమెకు స్పాన్సర్లుగా ఎవరు వ్యవహరించారనే దానిపై కూపీ లాగుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# జమ్మూలో ఎన్ కౌంటర్ - ముగ్గురు ఉగ్రవాదులు హతం

కిష్త్వార్ దళాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, సైఫుల్లాతో సహా ముగ్గురు నుండి నలుగురు ఉగ్రవాదుల బృందం చట్టూ అడవుల్లో భద్రతా దళాలచే చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని ట్రాల్ ప్రాంతంలోని నాదిర్ గ్రామంలో వారం రోజుల క్రితం వేర్వేరు ఉగ్రవాద వ్యతిరేక చర్యలలో ముగ్గురు జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాదులను హతమార్చిన తర్వాత భద్రతా దళాల ఉమ్మడి బృందం గురువారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ అహ్మద్ షేక్, అమీర్ నజీర్ వాని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. వీరంతా జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లా నివాసితులని స్థానిక పోలీసులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, కశ్మీర్ లోయలో భద్రతా దళాలు ఉగ్రవాదుల వేట ముమ్మరం చేశాయి. మే 20న జమ్మూ కాశ్మీర్ పోలీసులు పాకిస్తాన్‌కు చెందిన నలుగురు ఉగ్రవాద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని సోపోర్, దక్షిణ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని అవంతిపోరా ప్రాంతంలో పోలీసులు ఈ చర్య చేపట్టారు. సోపోర్ ప్రాంతంలో మూడు ఆస్తులను, అవంతిపోరాలో ఒక ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సోపోర్‌లో ఆస్తులు స్వాధీనం చేసుకున్న ఉగ్రవాదులలో అర్షిద్ అహ్మద్ తేలే (నవ్‌పోరా తుజ్జర్ నివాసి), ఫిర్దౌస్ అహ్మద్ దార్ అలియాస్ ఉమర్ దార్, నజీర్ అహ్మద్ దార్ అలియాస్ షబీర్ ఇలాహి ఉన్నారు.

# ప్రతీ రోజు కరీంనగర్ నుంచి తిరుపతికి రైలు వేయాలి: పొన్నం

చెందిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకున్నామని, 1267, 1268 కరీంనగర్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి కరీంనగర్ వెళ్ళే రైలు వారానికి రెండు రోజులు నడుస్తుంది దానిని ప్రతిరోజూ లేదా వారానికి నాలుగు రోజులు నడిచేలా చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పొన్నం కోరారు.

తిరుపతి రైలుకు ప్రయాణికుల రద్దీ బాగుండడంతో నిత్యం వెళ్లేలా చేస్తే చాలా బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లో ఫార్టిలైజర్ లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ సమస్యలను తొలగించామన్నారు. కరీంనగర్ నుంచి ముంబయి, షిర్డీలకు రైలు ప్రారంభిస్తే అందరికీ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య పాల్గొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు.

# ఉన్న డిక్లరేషన్ కే దిక్కు లేదు..ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు?: కెటిఆర్

**హైదరాబాద్:** ఎస్ఎల్ బిసిలో చిక్కుకున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బయటకు తీసుకురాలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ..కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుందని చెప్పారు. ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే.. ఏదో అయినట్లు చేస్తున్నారని మండిపడ్డారు. కమిషన్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి అపరిచితుడులా ఉన్నారని, అప్పు పుట్టలేదు అని రెమో అంటారని.. లక్షా 60 వేల కోట్లు అప్పు రాము చేశారని అన్నారు. ఉన్న డిక్లరేషన్ కే దిక్కు లేదని.. ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు? అని ప్రశ్నించారు. నెల రోజులుగా సిఎం మదిలో ఉన్నది వరల్డ్ బ్యూటీస్, కెసిఆర్ కు నోటీసులని చెప్పారు. బ్యూటీ కాంటెస్ట్ వల్ల ఏం లాభం? అని.. తాము కట్టిన వాటి ముందు ముద్దుగుమ్మలు ఫోటోలు దిగుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలు నిలకడగా వెలుగులోకి వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాళేశ్వరంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక బ్యారేజీలో రెండు చోట్ల పగుళ్లు కనిపిస్తే, ఏదో పెను ప్రమాదం జరిగిపోయినట్లుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. ఘోష్ కమిటీ విచారణ పూర్తయిందని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు కొత్తగా నోటీసులు జారీ చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ప్రజల దృష్టిని మళ్లించే వ్యూహంలో భాగమేనని అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఒక అపరిచితుడిలా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని ఒకవైపు 'రెమో'లా చెబుతారు... మరోవైపు రూ. లక్షా 60 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని 'రామం'లా చెబుతారు అని ఎద్దేవా చేశారు. ఇదివరకే ఇచ్చిన హామీలకే దిక్కులేని పరిస్థితుల్లో, ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన నిలదీశారు. గత నెల రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు ప్రపంచ సుందరీమణులు, మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం వంటి అంశాల చుట్టే తిరుగుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తాము నిర్మించిన కట్టడాల ముందే ఈ ప్రపంచ సుందరీమణులు ఫొటోలు దిగుతున్నారని ఆయన అన్నారు.

# భారీ వర్షాలు.. 24 గంటల్లోనే 34 మంది మృతి

లక్నో: ఉత్తరప్రదేశ్ లో భారీ వర్షాలు విధ్వంసం సృష్టించాయి. రాష్ట్రంలో నిన్నటి నుంచి కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మెరుపులు, ఉరుములు, బలమైన ఈదురు గాలులతో కూడిన తుఫాను వర్షాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశాయి. బలమైన ఈదురు గాలులకు చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో జనజీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాల కారణంగా గత 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు జిల్లాల్లో భవనాలు, చెట్లు కూలిపోవడం, పిడుగుపాటు కారణంగా ఎక్కువ మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని.. వేగంగా సహాయ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత జిల్లాల అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రభావిత ప్రాంతాలను సందర్శించాలని, సర్వేలు నిర్వహించాలని, సహాయక చర్యలను నిశితంగా పర్యవేక్షించాలని సిఎం యోగి సూచించారు. వర్షాల కారణంగా ప్రాణనష్టం జరిగితే బాధిత కుటుంబాలకు వెంటనే సహాయ నిధుల పంపిణీని నిర్ధారించాలని.. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సిఎం ఆదేశించారు.

# హైదరాబాదీలకు కేంద్రం గుడ్‌న్యూస్.. నగరానికి కొత్తగా 2వేల ఎలక్ట్రిక్ బస్సులు..!

**హైదరాబాద్ :** వాసులకు కేంద్రం తీపికబురు చెప్పింది. నగరానికి పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద హైదరాబాద్‌కు 2వేల బస్‌లను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ వెల్లడించింది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కీల నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలపై దృష్టి కేంద్రీకరించారు. పథకంలో భాగంగా బెంగళూరుకు సుమారు 4,500 బస్సులు, ఢిల్లీకి 2,800, హైదరాబాద్‌కు 2వేలు, అహ్మదాబాద్‌కు వెయ్యి, సూరత్‌కు 600 బస్సులు అందించనున్నట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ సుస్థిర పట్టణ రవాణా దిశగా అడుగులు వేస్తోందన్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజారవాణాను మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఎలక్ట్రిక్ బస్సులను చురుగ్గా స్వీకరిస్తున్నాయని.. తాము కేవలం ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా కొత్త ఆవిష్కరణలు, పర్యావరణ స్పృహతో భారత రవాణా వ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పీఎం ఈ-డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని కుమారస్వామి తెలిపారు. పీఎం ఈ డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2026 వరకు రెండేళ్ల కాలంలో రూ.10,900 కోట్ల ఆర్థిక వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈవీ కొనుగోలుదారులకు ఈ-వోచర్స్‌ను సైతం భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది. పథకంలో భాగంగా ఈ-అంబులెన్స్‌లు, ఈ-ట్రక్కుల కోసం చెరో రూ.500 కోట్లు కేటాయించింది.

సత్యమేవ జయతే



## కార్మికోద్యమ నిర్మాత, ఆదర్శ నేత , అమరజీవి కామ్రేడ్ పర్సా సత్యనారాయణ గారి 10 వ వర్ధంతి.....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. గురువారం.. జోహార్లు కామ్రేడ్ పర్సా గారికి గురువారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద కామ్రేడ్ అమరజీవి కార్మికోద్యమ నాయకుడు పర్స సత్యనారాయణ 10వ వర్ధంతి సందర్భంగా పూలు పెట్టి నివాళి అర్పించడాము జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ నేడు తమ తమ హక్కులకోసం పోరాటలు చేస్తున్నము అంటే మహోన్నతమైన వ్యక్తులు పోరాట యోధులు కార్మికుల కర్షకుల కోసం నాటి ప్రభుత్వ పాలకులపై అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేశారు అనేక హక్కు లు సాధించారు. నేడు మనకు అనేక హక్కులు వచ్చాయి, ఇంకా అనేకం హక్కలు రావాల్సి ఉన్నవి. వాటికోసం మనం నిరంతరం పోరాటాలు చేసి సాధించుకోవాలి నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు కార్మికుల కర్షకుల పేదల హక్కులను కలరస్తూ హరించే విధంగా పరిపాలన చేస్తున్నారు. అందుకే నాటి మన పోరాట యోధులు పర్స అమరజీవి కార్మికోద్యమ నేత సత్యనారాయణ లాంటి నేతలను ఆదర్శంగా తీసుకొని మరో చికాగో పోరాటాలకు ఈ పాలకుల కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ మహిపాల్ జిల్లా అధ్యక్షులు, సీఐటీయూ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు భారతి, లక్ష్మి కలావతి పెంటమ్మ స్వరూప పరిమళ నిర్మల విజయ లక్ష్మి అనసూయ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం:- చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య”.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే గారి స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకస్థాపనలి చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది అన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పలకపై పరిశోధన చేసిన ఉపాధ్యాయుని అభినందించిన మంత్రి.



సత్యమేవ జయతే/హత్నూర : విద్యార్థులకు నిరక్షరాస్యులకు సులభంగా విద్యను అందించే విధంగా ఓ పలకపై పరిశోధన చేసిన సోషల్ సైన్స్ ఉపాధ్యాయులు కేటి నాయక్ ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించడం జరిగిందని గిరిజన జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్ పేర్కొన్నారు. ఆగస్టు 15న సంగారెడ్డి జిల్లా పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో హత్నూర మండలం నాగారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ సైన్స్ ఉపాధ్యాయులు కేటి నాయక్ ఆధ్వర్యంలో మై స్లేట్ పై భాష, గణితం, త్రి భాష సూత్రాన్ని సులభ పద్ధతిలో నేర్పించే విధంగా తీర్చిదిద్దడంపై పరిశోధనను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన జన సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు వినోద్ నాయక్ మాట్లాడుతూ మై స్లేట్ పరిశోధనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ గుర్తు చేస్తూ సోషల్ సైన్స్ ఉపాధ్యాయులు కేటీ నాయక్ ను అభినందించినట్లు తెలిపారు. బాల్య విద్యలో వయోజన విద్యలో ఈ పలకను వినియోగిస్తే రాష్ట్రంలో నాణ్యమైన విద్యను పొందడంతో పాటు నిరక్షరాస్యతన పూర్తిస్థాయిలో తగ్గించవచ్చని ఆయనకు వివరించినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై మంత్రి స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి విద్యా కార్యక్రమాలలో నేర్పించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## థాయిలాండ్ లో జరుగుతున్న గోల్డెన్ బుద్ధ ఎడ్యుకేషన్ గ్లోబల్. అవార్డు గ్రహీత. మహమ్మద్ ముక్తార్ అహ్మద్.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ ఎన్నారం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పనిచేస్తున్న మహమ్మద్ ముక్తార్ అహ్మద్ గారికి థాయిలాండ్ లో జరుగుతున్న గోల్డెన్ బుద్ధ ఎడ్యుకేషనల్ అవార్డ్స్ లో గ్లోబల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లండన్ వారి తరఫున గౌరవ డాక్టరేట్ ప్రకటించిన సందర్భంగా వారికి వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ బహుమతుల ప్రధానోత్సవం తేదీ 23 నుండి 28 మే 2025 వరకు థాయిలాండ్ లో జరుగుచున్నది.

ఆర్ యు పి పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డా.శ్రీ మునుపురి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ముక్తార్ అహ్మద్ గారికి గ్రామీణ ప్రాంతాల్లో హిందీకి సేవలు అందించినందుకు గాను అవార్డు రావడం చాలా హర్షణీయమని అన్నారుసన్మాన గ్రహీత ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ ఆయన ధారా ధామ్ శిక్షణ్ సంస్థ మరియు దేవనాగరి ఉత్థాన్ ఫౌండేషన్ సంస్థలలో గత 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నానని అందులో భాగంగా తనకు డాక్టరేట్ దక్కడం తన సౌభాగ్యం అని తెలిపారు మరియు వారిని సన్మానించిన ఆర్ యు పి పి టీఎస్ సంఘానికి మరియు ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి.








సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్

నర్సాపూర్ మే 22,గురువారం : (1)నర్సాపూర్ మండలం కాజీపేట గ్రామానికి చెందిన మచ్చూరి నాగమణి కి ₹24000/బి ఇరవై నాలుగు వేల రూపాయల చెక్కును

(4) కుల్చారం అంసాన్ పల్లి ఒకే గ్రామానికి చెందిన ముగ్గురికి గాను వరుసగా లంబాడి శోభ కి ₹10000/బిపది వేల రూపాయల చెక్కును

ఆమ్ గోత్ పూజకి ₹1200/బి పన్నెండు వేల రూపాయల చెక్కును..మాలావత్ సురేఖ కు ₹13000/బి పదమూడు వేల రూపాయల చెక్కును..

(5)ఎనగండ్ల గ్రామానికి చెందిన మాస పాక లావణ్య కి ₹60000/బి అరవై వేల రూపాయల చెక్కును

(6) కుల్చారం..ఎనగండ్ల గ్రామానికి చెందిన బిక్కనూరు బాలకిష్టా గౌడ్ కి ₹52000/బియాభై రెండు వేల రూపాయల చెక్కును..

( 9)చిలప్ చేడ్ మండలం.. గంగారంలోని ఒకే గ్రామానికి చెందిన ముగ్గురికి డీ.బాల రాజు కి ₹16,500/బి పదహారు వేల ఐదువందల రూపాయల చెక్కును..

ఎన్కపల్లి శకుంతల కి ₹60,000/బి అరవై వేల రూపాయల చెక్కును..

కుంటనోళ్ళ మౌనిక కి ₹39,000/బి ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్కును..

(10) నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలోని బృందావన్ కాలనీకి చెందిన కనతాల భారతమ్మ కి ₹31000/బి ముప్పై ఒక్క వేల రూపాయల చెక్కును,

భాదితుల కుటుంబ సభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి పలువురులబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలుజరుగుతుంది అన్నారు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు చంద్రా గౌడ్, నాయకులు సత్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుకు భోగ శేఖర్,చిరివేళ్ళప్రసాద్, సిలివేరువీరేశం , ఉప్పలపు అశోక్, సమీర్ ,సాకేత్ , నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది...

## తెలంగాణ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల అవగాహన కార్యక్రమం.




. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, గా ఆదేశాల మేరకు, జిల్లా టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వార్ పాషా చెంగోముల పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్, పూడూర్ లో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గారు మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్), జువైనల్ జస్టిస్ (జేజే) చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం మరియు ఇతర సంబంధిత చట్టాలపై ఉపాధ్యాయులకు సమగ్రమైన అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారని, విద్యార్థుల భద్రత మరియు సంరక్షణలో వారి బాధ్యత ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. పాఠశాలల్లో పిల్లలు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలు, ముఖ్యంగా మానవ అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం, లైంగిక వేధింపులు మరియు ఇతర నేరాల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జేజే చట్టం ప్రకారం బాలల హక్కులు, వారి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, పోక్సో చట్టం కింద లైంగిక నేరాల నిర్వచనం, వాటికి సంబంధించిన శిక్షలు మరియు బాధితులకు అందించే సహాయం గురించి వివరించారు.

పిల్లలు ఏదైనా ప్రమాదంలో ఉన్నట్లు లేదా అసాధారణంగా ప్రవర్తిస్తున్నట్లు ఉపాధ్యాయులు గుర్తిస్తే, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే, పాఠశాల స్థాయిలో పిల్లలకు ఈ చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా వారిని మరింత సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని, వారు తమ విధులను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించడానికి సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కృషి చేస్తుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఆయన తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ టీచర్లు, టీం హెడ్ కాన్స్టేబుల్ అలిమోద్దీన్ గారు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు.

ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం హాలు నందు సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ గార్ల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు..



# అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలకు కన్నీటి వ్యథ: ఎమ్మెల్సీ కవిత

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : పండిన పంటను కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయక అన్నదాతలకు కన్నీటి వ్యథ మిగిలిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రైతన్నల ఆరుగాలం కష్టం అకాల వర్షాలతో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

లి తడిసిన ధాన్యం.. అన్నదాత ఆగం

సర్కారు నిర్లక్ష్యం రైతుల కొంపముంచుతున్నది. ఆరుగాలం కష్టం నీళ్లపాలవుతున్నది. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తడిసిముద్దవుతున్నది. కొన్ని చోట్ల రైతుల కండ్ల ముందే వరదలో కొట్టుకుపోతున్నది. దీంతో రైతాంగం లబోదిబోమంటున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా రైతన్న కన్నీటి వేదనే కనిపిస్తున్నది.

– వరదలో ధాన్యం..

గడిచిన 20 రోజులుగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలను సివిల్‌సైప్లై అధికారులు పట్టించుకోకపోగా, ధాన్యాన్ని కాపాడేందుకు కనీస చర్యలు చేపట్టలేదు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయి నష్టం వస్తుందని తెలిసినా నింపాదిగా ధాన్యం కొనుగోళ్లు చేశారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం ధాన్యంపై కప్పేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాలు చెరువులను తలపిస్తున్నాయి. ధాన్యం వరదలో కొట్టుకుపోతుంటే.. వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– 130 లక్షల టన్నుల ఉత్పత్తి.. కొన్నది 56 లక్షలే

ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యానికి ధాన్యం కొనుగోళ్ల లెక్కలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. లక్ష్యం కొండంత ఉండగా కొన్నది మాత్రం కొసరంత ఉన్నది. ఈ యాసంగిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 130 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ వరకు కేవలం 55.97 లక్షల టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. అంటే మొత్తం ధాన్యంలో ఇది సగం మాత్రమే. మార్చి 20వ తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభించినట్టు చెప్పిన సివిల్ సైప్లై అధికారులు రెండు నెలలు గడుస్తున్నా సగం కూడా కొనలేదు.

– నెల రోజులైనా కేంద్రాల్లోనే ధాన్యం..

అకాల వర్షాల అంచనా నేపథ్యంలో ధాన్యం కొనుగోలు చేయండంటూ రైతులు కోరినా అధికారులు కాంట పెట్టలేదు. నెలల పాటు కొనుగోలు కేంద్రాల్లోనే మూలిగిన ధాన్యం చివరికి వర్షార్పణం అవుతున్నది. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, లారీలు, వేయింగ్ మిషన్లు, తేమ చూసేందుకు మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో లేకపోవడం కూడా కొనుగోళ్ల ఆలస్యానికి కారణంగా తెలుస్తున్నది. మరోవైపు కొర్రీలు పెడుతూ ధాన్యం కొనకపోవడంతో రైతాంగం కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాయాల్సి వచ్చింది. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం.. చెల్లింపులో మాత్రం జాప్యం చేస్తున్నది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 2.87 లక్షల మంది రైతుల నుంచి 18.47 లక్షల టన్నుల సన్న ధాన్యం సేకరించింది. ఇందుకు గానూ రైతులకు బోనస్ కింద రూ. 923.40 కోట్లు చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు రైతులకు ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం గమనార్హం.అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలకు కన్నీటి వ్యథ: ఎమ్మెల్సీ కవిత

సత్యమేవ జయతే - హైదరాబాద్




హైదరాబాద్ : పండిన పంటను కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయక అన్నదాతలకు కన్నీటి వ్యథ మిగిలిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రైతన్నల ఆరుగాలం కష్టం అకాల వర్షాలతో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

లి తడిసిన ధాన్యం.. అన్నదాత ఆగం

సర్కారు నిర్లక్ష్యం రైతుల కొంపముంచుతున్నది. ఆరుగాలం కష్టం నీళ్లపాలవుతున్నది. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తడిసిముద్దవుతున్నది. కొన్ని చోట్ల రైతుల కండ్ల ముందే వరదలో కొట్టుకుపోతున్నది. దీంతో రైతాంగం లబోదిబోమంటున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా రైతన్న కన్నీటి వేదనే కనిపిస్తున్నది.

– వరదలో ధాన్యం..

గడిచిన 20 రోజులుగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలను సివిల్‌సైప్లై అధికారులు పట్టించుకోకపోగా, ధాన్యాన్ని కాపాడేందుకు కనీస చర్యలు చేపట్టలేదు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయి నష్టం వస్తుందని తెలిసినా నింపాదిగా ధాన్యం కొనుగోళ్లు చేశారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం ధాన్యంపై కప్పేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాలు చెరువులను తలపిస్తున్నాయి. ధాన్యం వరదలో కొట్టుకుపోతుంటే.. వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– 130 లక్షల టన్నుల ఉత్పత్తి.. కొన్నది 56 లక్షలే

ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యానికి ధాన్యం కొనుగోళ్ల లెక్కలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. లక్ష్యం కొండంత ఉండగా కొన్నది మాత్రం కొసరంత ఉన్నది. ఈ యాసంగిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 130 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ వరకు కేవలం 55.97 లక్షల టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. అంటే మొత్తం ధాన్యంలో ఇది సగం మాత్రమే. మార్చి 20వ తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభించినట్టు చెప్పిన సివిల్ సైప్లై అధికారులు రెండు నెలలు గడుస్తున్నా సగం కూడా కొనలేదు.

– నెల రోజులైనా కేంద్రాల్లోనే ధాన్యం..

అకాల వర్షాల అంచనా నేపథ్యంలో ధాన్యం కొనుగోలు చేయండంటూ రైతులు కోరినా అధికారులు కాంట పెట్టలేదు. నెలల పాటు కొనుగోలు కేంద్రాల్లోనే మూలిగిన ధాన్యం చివరికి వర్షార్పణం అవుతున్నది. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, లారీలు, వేయింగ్ మిషన్లు, తేమ చూసేందుకు మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో లేకపోవడం కూడా కొనుగోళ్ల ఆలస్యానికి కారణంగా తెలుస్తున్నది. మరోవైపు కొర్రీలు పెడుతూ ధాన్యం కొనకపోవడంతో రైతాంగం కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాయాల్సి వచ్చింది. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం.. చెల్లింపులో మాత్రం జాప్యం చేస్తున్నది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 2.87 లక్షల మంది రైతుల నుంచి 18.47 లక్షల టన్నుల సన్న ధాన్యం సేకరించింది. ఇందుకు గానూ రైతులకు బోనస్ కింద రూ. 923.40 కోట్లు చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు రైతులకు ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం గమనార్హం.సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన ఆదీవాసీలపై ప్రేమ ఉంటే వారి మంత్రిత్వ శాఖను గిరిజన ఆదివాసీలకు ఎందుకు ఇవ్వడం లేదు అని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. సీఎం చెబుతున్న 24 గంటల కరెంటు వట్టి బోగస్‌గా మారింది. గ్రామాల్లోకి వెళితే కరెంటు పరిస్థితి ఎలా ఉందో తెలుస్తుంది. రుణమాఫీ సరిగ్గా జరగలేదు. రైతు భరోసా ఇంకా పూర్తి చేయలేదు. ఇందిరమ్మ ఇండ్లు ఎవరికి ఇస్తున్నారు. తులం బంగారం ఏమైంది? పెన్షన్లను పెంచుతామని ఎందుకు పెంచలేదు? కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ ఎందుకు బంద్ చేశారు? అని కోవ లక్ష్మి నిలదీశారు.

అన్ని వర్గాలను మోసం చేశారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలే ముందుకు వచ్చి రేవంత్ రెడ్డిని తిడుతున్నారు. ఇంద్రవెల్లిలో 1981లో ఆదివాసీలను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే. గిరిజన, ఆదివాసీలకు ఏదైనా మేలు జరిగింది అంటే అది కేసీఆర్ ప్రభుత్వంలోనే. కొమురం భీం పేరిట జిల్లాను ఏర్పాటు చేసింది కేసీఆరే. బంజారా భవన్, ఆదివాసీ భవన్‌లను కేసీఆర్ హయాంలోనే నిర్మించా%శీ%. ఆదివాసీ, గిరిజన సంస్కృతికి ఆదరణ కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది కేసీఆర్ ప్రభుత్వమే. సీఎం లేని పోని మాటలు మాట్లాడితే గిరిజన ఆదివాసీలు నమ్మే పరిస్థితి లేదు. గిరి వికాసం పేరును మార్చి తానే ఏదో చేశానని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో గిరిజన ఆదివాసీలకు ఇచ్చిన పట్టాలనే రేవంత్ రెడ్డి ఇస్తున్నారు. చేతనైతే కొత్తగా ఇవ్వండి. ఆదివాసీ గూడేలు, గిరిజన తండాల్లో రోడ్లు పాడైతే బాగు చేసే పరిస్థితి లేదు. సీఎం అబద్ధపు మాటలు మానుకోవాలి అని ఎమ్మెల్యే కోవ లక్ష్మి హెచ్చరించారు.

## పంట పొలాల వద్ద ప్రమాదకరంగా విద్యుత్ తీగలు.. ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

సత్యమేవ జయతే - ఆదిలాబాద్



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు యమా పాశాలుగా మారుతున్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పోయి, మరికొన్ని చోట్ల నెలకు వంగి ఉండడంతో తీగలు పంట పొలాల్లో పడి వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నాయి. చేతికి అందేలా విద్యుత్ తీగలు ఉండడంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని రైతులు పంట పొలాల్లో పనులు చేసుకుంటున్నారు.

మరో పక్క మండల కేంద్రంలో వాడ వాడల్లో డీడీ ఆర్ కనెక్షన్లు లేక , ఉన్న ట్రాన్స్‌పార్మర్ల నుంచి విద్యుత్ కనెక్షన్లు అధికం కావడంతో ఓవర్ లోడ్ అయి కరెంట్ కోతలు అధికమవుతున్నాయి. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలను పరిష్కరించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంట పొలాల్లో ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు గ్రామాల్లో డీడీ ఆర్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## చినుకు పడితే చిత్తడే.. ప్రయాణికులకు తప్పని తిప్పలు







సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని ఇచ్చోడా–సోనాల ప్రధాన రహదారిపై ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. చినుకుపడితే చాలు రోడ్డు బురదమయం అవుతున్నది. ఆ బురదలో బైక్‌పై వెళ్లాలన్నా ప్రజలు భయపడుతున్నారు. ఇచ్చోడా–సోనాల ప్రధాన రహదారిపై కోలారి గ్రామ సమీపంలో వంతెన నిర్మాణం ఏండ్ల కొద్ది సాగుతున్నది. ప్రత్యామ్నాయంగా వేసిన రోడ్డు చినుకు పడితే చాలు చిత్తడిగా మరుతుండటంతో ప్రయాణికులకు నరక ప్రయంగా మారింది.

బుధవారం కురిసిన భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో నిత్యం వందల సంఖ్యలో ప్రయానించే ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. ద్విచక్ర వాహనదారులు బురదలో నుంచి తమ బైక్‌లను అతి కష్టం మీద బయటకు తీస్తున్నారు. మరికొందరు కాలినడకన ప్రయాణిస్తున్నారు. ఏడాది గడిచినా సదురు కాంట్రాక్టర్ వంతెన నిర్మాణం పూర్తిచేయడం లేదు. బ్రిడ్జి పరిధిలోని రోడ్డును మొరం వేసి అలాగే వదిలేయడంతో ఆ మార్గం గుండా వెళ్లాలంటేనే ప్రయానికులుకు జంకుతున్నారు. కొద్దిపాటి వర్షానికే ఇలా ఉంటే రాబోయే వానాకాలంలో ప్రయాణికుల పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వంతెన నిర్మాణం దృష్టి సారించి సమస్యను తొందరగా పరిష్కరించాలని కోరుతున్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన. బాల అదాలత్ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా నుంచి ప్రారంభించిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా

మారు మూల గ్రామాలలో ఉన్నటువంటి పిల్లలకు బాల్య వివాహలపై అవగాహన కలిపిస్తు న్యాయం జరిగేలా చూడాలనే ఉద్దేశ్యం తో "బాల అదాలత్" కార్యక్రమాన్ని జిల్లా లో మొట్ట మొదటి సారిగా చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు.

గురువారము మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి "బాల అదాలత్" కార్యక్రమం పై బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడము జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లోపిల్లల సమస్యలు మరియు బాల్య వివాహాలను అరికట్టేందుకు పిల్లలకు వారి తల్లిదండ్రులకుప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పూర్తి అవగాహనా కలిపించాలని, జిల్లలో రెవెన్యూ ,పోలీస్, విద్యా, ఆరోగ్య, వెల్ఫేర్ , అన్ని శాఖ ల సమన్వయము తో ముందు కేల్లాలని, జూన్ నెలలో బాల అదాలత్ కార్యక్రమము ఉంటుందని, అందుకు అందరు అధికారులు ముందస్తు ప్రణాలికల తో సిద్దంగా ఉండాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల

పరిష్కారానికి వచ్చే నెలలో మూడో వారంలో నిర్వహించబోయే "బాల అదాలత్ కార్యక్రమం" గురించి కమిషన్ చైర్పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి వివరించారు. పిల్లలకుఆరోగ్యము మరియు విద్య ముఖ్యమైనవనీ, వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వాటి నివారణకు తదుపరి కార్యాచరణ మరియు బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇక్కడ సమన్వయంతో ఈ కార్యచరణ రూపొందించుకోవాలని, బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతం చేయాలని కమిషన్ సూచించారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లాలో ఐ సి డి ఎస్ మరియు బాలల పరిరక్షణ విభాగం సేవలు గురించి జిల్లా సంక్షేమ అధికారిని జయసుధ పవర్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. జిల్లాలోని అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చేలా చూడాలని కలెక్టర్ గారికి కమిషన్ సభ్యులు అపర్ణ కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొంరాస్ పెట్ మండలాన్ని పై లేట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, వైకల్యం గల పిల్లలను గుర్తించి , చికిత్స కు గుర్తించడం జరిగిందని కమిషన్ సబ్యులకు వివరించారు. పాక్సో మరియు బాల్య వివాహ బాధిత బాలికలకు ప్రత్యేక గృహము ,వసతి సదుపాయాలుకల్పించే విదంగా చూడాలని కోరారు.

గ్రామాలలో ఉండే అలాగే విద్య హక్కు చట్టంపై మరియు ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వెంకటేశం కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు.

కార్యక్రమం పై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే నెల మూడో వారంలో కార్యక్రమం కార్యచరణ సిద్ధం చేసుకోవాలని వివిధ శాఖల అధికారులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించారు.

తదుపరి జిల్లా లోని శిశు గృహమును కమీషన్ సబ్యులు సందర్శించి , అక్కడి వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు అపర్ణ, చందన , సరిత, వచన్ కుమార్, వందనగౌడ్, ప్రేమలత అగర్వాల్,అదనపు కలెక్టర్ సుధీర్, , సి డబ్ల్యూ సి చైర్మన్ వెంకటేశం,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు ,జిల్లా బాల పరిరక్షణ విభాగం అధికారులు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి, మరియు భరోసా సిబ్బంది , బి ఆర్ బి కోఆర్డి నేటార్ , సి డి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ వద్ద బాంబు పెట్టి పేల్చేశారేమో?..



## కేటీఆర్ అనుమానం

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు.

'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైల్‌లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్. రెండు లక్షల రుణమాఫీ ఎంతమంది చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు.

వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది. ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు.

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదాం.' అని కేటీఆర్ అన్నారు.

# దళితుల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ కృషి.. కలెక్టర్ ప్రమేల సత్పతి



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం భాగ్యరెడ్డి వర్మ కృషి చేశారని కరీంనగర్ కలెక్టర్ ప్రమేల సత్పతి అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను కరీంనగర్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



సత్యమేవ జయతే - కోరుట్ల

కోరుట్ల : బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు దక్కాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఎమ్మెల్యే గురువారం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.

దేశంలోని 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నారని, కేవలం తెలంగాణలో మాత్రమే కేసీఆర్ రూ. 2018 ఫించన్ అందించి బీడీ కార్మికులకు ఆర్థికంగా అండగా నిలిచారని కొనియాడారు. కల్యాణ లక్ష్మీ, షాధీముభారక్, పథకాలు ప్రవేశపెట్టి మేనమామ కట్నంగా రూ. లక్ష నూట పదహార్లు అందించారని గుర్తు చేశారు. కేసీఆర్ రైతు పక్షపాతి అని, అన్నదాత అభివృద్ధి కోసం ఉచితంగా సాగునీరు, 24 గంటల నాణ్యమైన కరెంట్, రైతు బంధు, రైతు భీమా, పంటకు గిట్టుబాటు ధర అందించారని చెప్పారు.

కాంగ్రెస్ 18 నెలల పాలనలో అన్ని రంగాల్లోను విఫలమైందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని, సంపద హరించుకు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని సంజయ్ ఆరోపించారు. ఏదో ఉద్ధరిస్తారని 8 మంది ఎంపీలను కేంద్రానికి పంపితే నయాపైసా తెచ్చింది లేదని ఎద్దేవా చేశారు.

ఇటీవల ఆంధ్ర ప్రదేశ్లో పర్యటించిన ప్రధాని మోడీ ఆ రాష్ట్రానికి రూ. లక్ష కోట్లు నిధులు మంజూరు చేశారని, ఇక్కడి ఎంపీలు మాత్రం రాష్ట్ర అభివృద్ధి విస్మరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని తేల్చి చెప్పారు. దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన కేసీఆర్ పది కాలల పాటూ చల్లంగా ఉండాలని మహిళలు దీవించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటి వెంకట్రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, మాజీ ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి..

సత్యమేవ జయతే - పెద్దపెల్లి

పెద్దపెల్లి : జిల్లాలో ఉన్న కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల, ఓదెల మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువలను కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కాల్వలను వర్షా కాలం లోగా మేయిన్ కేనాల్ తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజుల లోగా కాల్వల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ఓదెల మండలంలో ఉన్న దాదాపు 40 కిలోమీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటిపారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మతుల పనులు కూడా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం కాళిందిని, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఓదెల ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్, ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలు.. ఎక్సైజ్ సీఐ గురునాథ్



సత్యమేవ జయతే - పెద్దపెల్లి

పెద్దపెల్లి : మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఎన్నో అనార్థాలు జరుగుతాయని ఎక్సైజ్ సీఐ గురునాథ్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్లో గురువారం ఆంగ్లం ఉపాధ్యాయుల రెండో విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ దశలో కొన్ని సందర్భాల్లో పాన్, గుట్కా, మత్తు పదార్థాల అలవాటుకు లోనై వారి కుటుంబాలను తలదించుకునేలా చేస్తున్నారని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నాటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు కావున ఉపాధ్యాయులుగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు వారి కుటుంబ సభ్యులకు సమావేశాల్లో తెలియజేయాలని కోరారు.

డ్రగ్ రహిత సమాజాన్ని తయారు చేస్తానని ఉపాధ్యాలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ చంద్ర మిషన్, స్పీకర్ మారుతి రాజు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ హార్ట్ బేస్డ్ ఎడ్యుకేషన్, విద్యార్థుల్లో మానసిక వికాసం చెందే యోగా, ధ్యానం లాంటి వాటికి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఆరేపల్లి రాజయ్య, ప్రోగ్రాం అబ్జర్వర్ సి. హెచ్. ప్రద్యుమ్న కుమార్, ఆర్ పీలు జి .జగదీశ్వర్, కె.శ్రీనివాస్, జె.శ్రీనివాస్, డి.నాగరాజు , సీఆర్.పి. సదానందం, సి.సి.ఓ. రజియా, అంతర్గాం, జూలపల్లి, సుల్తానాబాద్, రామగిరి, మంథని, ఎలిగేడు, కమాన్పూర్, ధర్మారం మండలాల ఆంగ్లం, సెకండరీ గ్రేడ్ టీచర్స్ దాదాపు 160 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరణించి.. మరో ఇద్దరికి చూపు ప్రసాదించి..



సత్యమేవ జయతే - గోదావరిఖని

గోదావరిఖని : ఆయన మరణించినా కళ్లు మాత్రం ఈ లోకంను చూస్తున్నాయి. గోదావరిఖని ఫైవింక్లయిన్ కాలనీకి చెందిన ముత్యాల కనకయ్య అలియాస్ మొండయ్య (82) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. అతడికి భార్య లక్ష్మీ, కుమారులు చంద్రమౌళి, సంపత్, రాజన్న, కూతుళ్లు సమ్మక్క, అనసూయ ఉన్నారు.

తమ తండ్రి మరణించాడన్న పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం ఆలోచించి తండ్రి నేత్రాలను దానం చేయడానికి సంకల్పించారు. సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి భీష్మాచారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీనితో ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నిషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుడి నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు.

రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కనకయ్య మరణించినా మరో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపినందుకు కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారు నూక రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీ మల్లికార్జున్, మాజీ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి గోపాల్ రావు, సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు తదితరులు అభినందించారు.

# భాగ్యరెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం.. సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్



సత్యమేవ జయతే - పెద్దపెల్లి

పెద్దపెల్లి : భాగ్యరెడ్డి వర్మ సేవలు స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం కమిషనర్ మహమ్మద్ నియాజ్ మాట్లాడుతూ దళిత వైతాళికుడు సంఘ సంస్కర్త అని కొనియాడారు. సామజిక వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. జీవితం ప్రజలందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లతో పాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంభనకు ప్రత్యేక పథకాలు..



సత్యమేవ జయతే - పెద్దపెల్లి పెద్దపెల్లి : మహిళల ఆర్థిక స్వావలంభనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో స్వశక్తి మహిళా సంఘాల సంబంధిత అధికారులతో కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాలపై మహిళ సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం కింద ఏడాదికి దాదాపు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల సభ్యులకు పథకాల వివరాలతో కూడిన బుక్ లెట్ అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఎస్సీ సబ్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వం అందించే పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ వంటి వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్‌రావు, డీఆర్‌డీవో ఎం కాళిందిని, డీపీవో ఆదిరెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం నిల్వలను వేగంగా తరలించాలని.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమతు ఆదేశం



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులోని మార్కెట్ కమిటీ గిడ్డంగులతో పాటు గుండారం శివారులోని స్టేట్ వేర్ హౌజ్ కార్పొరేషన్ కు చెందిన గిడ్డంగులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. గోడౌన్లలో బియ్యం నిల్వలు, ధాన్యం బస్తాలను భద్రపరుస్తున్న తీరును గమనించారు. ఎన్ని రైస్ మిల్లుల నుండి ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిగిన బియ్యం నిల్వలు, వాటి నాణ్యత పరిశీలన, లాటింగ్ ప్రక్రియలను ఎలా నిర్వహిస్తున్నారనే తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, బియ్యం, ధాన్యం నిల్వలను గిడ్డంగులకు వేగవంతంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో బియ్యం, ధాన్యం బస్తాలు తడిసిపోకుండా యుద్ధప్రాతిపదికన వాటిని గోడౌన్లకు తరలించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్లలో లీకేజీలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా సరిపడా సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఆయా గిడ్డంగులలో అందుబాటులో ఉన్న స్థలం పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాలని, బియ్యం, ధాన్యం బస్తాల తరలింపు సమయంలో వర్షాల వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

కాగా, గిడ్డంగుల వద్ద బియ్యం నిల్వలను అన్లోడింగ్ చేయించడంలో కాంట్రాక్టర్ అలసత్వ వైఖరిని గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు కాంట్రాక్టరుపై నిబంధనలకు అనుగుణంగా చర్యలకు సిఫార్సు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ సెక్రెటరీ అపర్ణ, గోడౌన్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## నంబాలది బూటకపు ఎన్‌కౌంటర్ : సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ



సత్యమేవ జయతే - ఇల్లందు ఇల్లందు : మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్ నంబాల కేశవరావును ఒడిశాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేసి ఎన్‌కౌంటర్ కథ అల్లుతున్నారని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డి.ప్రసాద్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం టేకులపల్లి మండల కేంద్రంలో భూక్య నర్సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బూటకపు హత్యలు చేసి చంపిన 28 మందిలో ఆదివాసీలు, మావోయిస్టు పార్టీ సభ్యులు, నాయకులు ఉన్నట్లు తెలిపారు. 55 రోజులుగా కాల్పుల విరమణకు శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ, అనేక పార్టీలు, సంస్థలు, ప్రజలు గొంతెత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి, శాంతికి తీవ్రమైన విఘాతం అన్నారు.

మావోయిస్టు పార్టీ నుండి ఆరు లేఖలు, ఒక ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. ఆయుధ విసర్జన, జనజీవన స్రవంతిలో కలిసే విషయం సైతం తమ కేంద్ర కమిటీ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని, దానికి అనుకూలంగా రెండు మూడు నెలలైనా కాల్పుల విరమణ ప్రకటించమని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కానీ పాలక ప్రభుత్వాలు నిర్మూలనే లక్ష్యంగా దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకమన్నారు. ఈ విషయమై ప్రజలు, ఆదివాసీలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ఉద్యమాలకు పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు ఎట్టి నరసింహారావు, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, శంకర్, భూక్య నర్సింగ్ పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : ఈసంపల్లి బాబు



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో పండిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకోవడం లో జాప్యం చేస్తుందన్నారు. జిల్లాలో లక్షా పదివేల ఎకరాల వరి పంటను రైతులు పండించారని, కాని ఇప్పటి వరకు లక్షా 15 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారన్నారు.

ధాన్యం సేకరణ కేంద్రాల్లో సరైన మౌలిక వసతులు లేవని, అలాగే సరియైన సమయంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ట్రాన్స్‌పోర్టు వ్యవస్థ సరిగా లేదని విమర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దయిందని, కొంతమంది రైతుల ధాన్యం కుప్పలు వరద నీటిలో కొట్టుకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రులు తడిసిన ధాన్యాన్ని ఖరీద్ చేస్తామని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయి అధికారులు రైతాంగానికి భరోసా కల్పించుటలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని తెలిపారు. రైతాంగానికి భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా నాయకులు ముంజల సాయిలు, కోడెం రమేష్, పాత్కాల సుధాకర్, పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తాం : వేముల నాగరాజు



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : వరంగల్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. వరంగల్ నగరంలో నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కోసం ఏర్పడ్డ అడ్‌హక్ కమిటీ సభ్యులు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారితో సమావేశమయ్యారు. వరంగల్‌లో ప్రెస్‌క్లబ్‌ఏర్పాటు చేయటానికి పూనుకున్నామని, మాకు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ నుంచి సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు విన్నవించారు. అన్ని విషయాలను సావధానంగా చర్చించారు.

నూతన క్లబ్‌కు ఏ రకమైన సహకారం అందించాలో తెలియజేయాలని అడ్‌హక్ కమిటీ బాధ్యులను కోరగా అందరు బాధ్యులతో చర్చించి మళ్లీ తెలియజేస్తామన్నారు. వరంగల్ అడ్‌హక్ బాధ్యులు తమ అభిప్రాయాలను తెలియజేసిన తర్వాత తాము యూనియన్ల నేతలు, తమ కమిటీతో చర్చించిన అనంతరం తుదినిర్ణయాన్ని ప్రకటిస్తామని అధ్యక్షుడు వేముల నాగరాజుకి తెలియజేశారు. సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, అడ్‌హక్ కమిటీ ప్రతినిధులు సంగోజు రవి, కోరుకొప్పుల నరేందర్, మట్ట దుర్గాప్రసాద్, జన్ను స్వామి, జక్కుల విజయ్‌కుమార్, వలిశెట్టి సుధాకర్, బాలవారి విజయ్‌రాజ్ పాల్గొన్నారు.

## ‘ఆపరేషన్ కగార్’ను వెంటనే నిలిపివేయాలని.. గోదావరిఖనిలో ప్రజా సంఘాల నిరసన




సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను పూర్తిగా అంతం చేయాలని బూటకపు ఎన్ కౌంటర్లకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని ఐఎఫ్‌టీయూఅధ్యక్షులు ఐ కృష్ణ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇ.సరేష్ ఆరోపించారు. ఈమేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు.

ఆపరేషన్ కగారు వెంటనే ఆపివేసి సైనిక బలగాలను వెనక్కి పిలవాలని, నిన్న జరిగిన బూటకపు ఎన్ కౌంటర్లో మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శ నంబాల కేశవరావుతోపాటు మరో 28 మంది నక్సలైట్లు చనిపోయారనీ, ఈ సంఘటనపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని తగు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గడిచిన ఏడాది కాలంలో 500 మంది నక్సలైట్లను కిరాతకంగా చంపారనీ, ఈ నరమేధం ఆపాలని పౌర సమాజం కోరుతున్నా మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందనీ, శాంతియుత్ చర్చలకు పిలవకుండా హింసాకాండను కొనసాగించడం సరికాదన్నారు.

2020కల్లా దేశంలో మావోయిస్టు పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకపోయే విధంగా చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎన్ కౌంటర్లో చనిపోయిన కేశవరావు, మిగతా సభ్యులకు విప్లవ జోహార్లు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అశోక్, చిలుక శంకర్, రాజేశం, కొల్లూరి మల్లేశ్, మేరుగు దచంద్రయ్య, పైడిపల్లి రమేశ్, రవికుమార్, రాయమల్లు, మొండయ్య, బాబు, రాజనర్సు, సాంబయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పరిధి దాటితే బిల్లు బాదుడే.. గృహజ్యోతి పథకం కోల్పోతున్న సామాన్యులు

### 25 వేల మందికి పైగా జిల్లాలో అర్హత కోల్పోయిన లబ్ధిదారులు

### - 200 యూనిట్ల పరిధే కారణమంటున్న వినియోగదారులు

### - యూనిట్ల పరిధి సవరించాలని కోరుతున్న ప్రజలు






సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా అందిస్తున్న గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం నిజామాబాద్ జిల్లాలో లబ్ధిదారుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు ఉపయోగంగా ఉండే విధంగా ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయం తెలిసిందే. కానీ 200 యూనిట్ల పరిధి కారణంగా అర్హులైన సామాన్యులు కూడా పథక ప్రయోజనాలు పొందలేకపోతున్నారు.

గృహ వినియోగంలో 200 యూనిట్లకు ఒక్క యూనిట్ దాటినా విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వస్తోంది. వర్షాకాలం, చలికాలం, పక్కనపెడితే ఎండాకాలంలో విద్యుత్ వినియోగం పెరగడం సహజమే. దాదాపు 45 డిగ్రీల పైన ఉండే ఎండల తీవ్రతకు సామాన్యులు సైతం 24 గంటలూ కూలర్ పెట్టువాల్సిన పరిస్థితి.దీని కారణంగా విద్యుత్ వినియోగం 200 యూనిట్లు దాటడంతో సామాన్యులకు అదనపు భారంగా కరెంటు బిల్లు రావడంతో దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఉంది.

- జిల్లాలో గత నాలుగు నెలలుగా లబ్ధిదారుల సంఖ్యను గమనిస్తే..

జనవరిలో 2,77,171
ఫిబ్రవరి 2,76,493
మార్చి 2,76,050
ఏప్రిల్ 2,60,355
మే నెలలో 2,51,632

లబ్ధిదారుల సంఖ్య నెల నెలా క్రమంగా తగ్గుతూ మే నెలలోనే దాదాపుగా ఎనిమిది వేల మంది లబ్ధిదారులు ఉచిత విద్యుత్ పథకానికి దూరమయ్యారు. అలాగే జనవరి నుండి మే మే వరకు సుమారు 25 వేల మందికి పైగా లబ్ధిదారులు ఈ పథకాన్ని కోల్పోయారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, నాయకులు సామాన్యుల గురించి ఆలోచించి గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకాన్ని 200 యూనిట్ల పరిధిని సడలించి పేద ప్రజలు పథకానికి దూరం కాకుండా ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- సడలింపు ఇచ్చి ఆదుకోవాలి.. బీ వినయ్ కుమార్, సాయి నగర్

ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకం ద్వారా జీరో బిల్లే వచ్చేది కానీ మే నెలలో బిల్లు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఏప్రిల్ నెలలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా కనీసం కూలర్ కూడా పెట్టుకోకుంటే ఇంట్లో ఉండలేని పరిస్థితి. కావున ప్రభుత్వం 200 యూనిట్ల పరిధిని కొద్దిపాటి సడలింపు ఇచ్చి తమను ఆదుకోవాలి.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి : గౌని ఐలయ్య



సత్యమేవ జయతే - మహబూబాబాద్
మహబూబాబాద్ : గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కుటుంబ కుల గణన సర్వే ఆధారంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ పేర్లతో ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయటం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వ అధికారుల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వెంకన్న, లింగన్న, దేవేందర్, సైదులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడువకుండా టార్పలిన్లతో భద్రపరచాలి : కలెక్టర్ బీఎం సంతోష్



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్
జోగులాంబ గద్వాల్ : జిల్లాలో వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పలిన్లతో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గద్వాల్ మండలంలోని చెనుగొనిపల్లి, గుంటిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావుతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తేమ శాతం,లారీ లోడింగ్, ఓపియంఎస్‌లో డేటా ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున, ధాన్యం తడిపోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం 17శాతానికి చేరగానే వెంటనే సంచుల్లో నింపి, లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని, వర్షాలు వచ్చినపుడు వాహనాలు వచ్చే వరకు సంచులను టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రానికి అవసరమైన గన్ని సంచులు, లారీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి కేంద్రంలో అందుతున్న సౌకర్యాలు,వసతుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డీఆర్‌డీవో నర్సింహులు, మండల వ్యవసాయాధికారులు, ఏపీఎంలు, రైతులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తాం : ఎమ్మెల్సీ యాదవరెడ్డి



సత్యమేవ జయతే - గజ్వేల్
గజ్వేల్ : ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే రైతుల నుండి కొనుగోలు చేసి అక్కడి నుండి మిల్లులకు తరలించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం ధర్మారెడ్డిపల్లి, మూట్రాజ్‌పల్లి రింగ్‌రోడ్డుపై తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మహిళ రైతులతో మాట్లాడి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల్లోగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అక్కడ నుండి తరలించని పక్షంలో రాజీవ్ రహదారిపై ధాన్యం ట్రాక్టర్‌లతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో రాష్ట్రంలో వరి దిగుబడి పెరిగిందని, కొనుగోలు చేయడంతో ప్రభుత్వం విఫలమయిందన్నారు. రేవంత్‌రెడ్డికి పాలన చేతకాక చేతులెత్తేశారని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో ప్రభుత్వం విఫమయిందని విమర్శించారు.

రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మిస్తే అది జీర్ణించుకొలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కక్షకట్టి అవినీతి మచ్చ వేస్తు నోటీసులు పంపడం సిగ్గుచేటన్నారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న ప్రభుత్వం ప్రజలక్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

రైతులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో సాగు విస్తీర్ణం పెంచాలనే ఆలోచనతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం కేసీఆర్ చేసిన తప్పా అని ప్రశ్నించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ఆ పార్టీ నేతలను ప్రజలే చీపుర్లతో నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెజాల వెంకటేశంగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గుంటుకు రాజు, నర్సింగరావు, కనకయ్య, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



సత్యమేవ జయతే - పాలకుర్తి
పాలకుర్తి : పాలకుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మొరిపిరాల, శివరామపురం గ్రామాలలో సిసి రోడ్లు, వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని పలుమార్లు కలుస్తూ నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానన్నారు.

అనంతరం ఇరు గ్రామాల్లో జరిగిన దుర్గామాత ఉత్సవాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి, తిరుమల మాడభూషణ కృష్ణమాచార్యులు, మందాడి సుదర్శన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు



సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్
మహబూబ్‌నగర్ : పాలమూరు యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ జి ఎన్ శ్రీనివాస్ తెలిపారు . గురువారం వర్సిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోధనేధర సిబ్బందికి ఈఎస్ఐ అమలు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరీ శ్రేయస్సు కోరి ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈఎస్ఐ అమలుతో వర్సిటీ సిబ్బంది రాష్ట్రంలోని 17 కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. బోధనేతర సిబ్బంది వేతన పెంపు సమస్యను సైతం త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తీర్మానంతో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రర్ రమేష్ బాబు మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యమే తమకు ముఖ్యమని అన్నారు. అందులో భాగంగానే ఈఎస్ఐ అమలు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ అమలుపరచడంతో పాలమూరు యూనివర్సిటీ బోధ నేతర ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జే ఆర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఉద్యోగ యూనియన్ నాయకులు, వర్సిటీ ఉపకులపతి జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రర్ రమేష్ బాబును పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ జి మాట్లాడుతూ ఈఎస్ఐ అమలకు ఎన్నో ఏళ్లుగా వినతి పత్రాలు అందజేస్తూ ఆందోళనలు చేపట్టామని తెలిపారు . హెల్త్ కార్డు తీసుకోవాలన్న ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం కట్టలేని పరిస్థితుల్లో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఉన్నారని వారందరికీ ఈఎస్ఐ అమలుపరచడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు పర్వతాలు, రాగిణి, కోశాధికారి రాజేందర్, కార్యవర్గ సభ్యులు సురేష్, శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాస్, రామకృష్ణ, యూసుఫ్, సత్యమూర్తి , రఘునందన్, రాము, శృతి ,తారకేశ్వరి, శంకర్, రవి, కిరణ్, బాలకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీతో రైతులకు ప్రయోజనాలు : ఏఓ వెంకటేశ్వర్లు



సత్యమేవ జయతే - సూర్యాపేట
సూర్యాపేట : ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ ద్వారా రైతులకు సులభంగా ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు అందుతాయని చివ్వెంల మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని ఐలాపురం, తిరుమలగిరి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ విధానాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ ఐడీ ప్రాజెక్టులో భాగంగా ప్రతి రైతుకు 11 నంబర్ల యూనిక్ ఐడీ కేటాయించి వారికి ఉన్న భూమి రకము, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేయడమే ఫార్మర్ రిజిస్ట్రీ అని తెలిపారు.

ఫార్మర్ ఐడి అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అన్నారు. ఇది ఆధార్ కార్డుతో లింక్ అయి ఉంటుందన్నారు. ఈ 11 అంకెల ఐడిలో రైతు పేరు, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పట్టాదారు పాస్‌బుక్ వివరాలు, భూమి రకము, సర్వే నంబర్లు, సాగు చేసిన పంటలు తదితర సమాచారం నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐడీ ద్వారా రైతు సాగు వివరాల చిట్టా అంతా ఒకే క్లిక్ తో తెలుసుకోవచ్చన్నారు. కేంద్రం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయి హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శైలజ, మానస, రైతులు పాల్గొన్నారు.

### గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలల మూసివేతను వెనక్కి తీసుకోవాలి

సత్యమేవ జయతే - శంషాబాద్



శంషాబాద్ : సాంఘిక సంక్షేమ శాఖలోని 12 గురుకుల ఇంటర్మీయట్ కళాశాలల ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. గురువారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సాంఘికసంక్షేమ శాఖ పరిధిలో కొనసాగుతున్న 12 గురకుల ఇంటర్మీడియట్ కళాశాలలో కేవలం పేదవర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఇంటర్మీడియట్ విద్యను దూరం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలకు పూను కుంటుందని విమర్శించారు. పేద విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజలను పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఆలోచన పూర్తిగా విరమంచుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు అనిల్, తరుణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

### మవోయిస్టుల బూటకపు ఎన్‌కౌంటర్‌పై విచారణ చేపట్టాలి : షేక్ షావలి

సత్యమేవ జయతే - రంగారెడ్డి
రంగారెడ్డి : మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, జంగ్ పత్రిక సంపాదకుడు నవీన్, మరో 25మంది మవోయిస్టులను ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో దారుణంగా చంపడం దుర్మార్గమని, ఇవీ ముమ్మాటికి రాజకీయ హత్యలేనని ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్ షావలి స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో మవోయిస్టులను హత్యలు చేయడం దారుణమని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

నంబాల కేశవరావు మృతిపై దేశ ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ మావోయిస్టులపై సాధించిన అతిపెద్ద విజయంగా కీర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఫహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, మధ్య భారతదేశంలో గత 16నెలలుగా వందలాది ఆదివాసులకు పొట్టన పెట్టుకున్న వారికి పెద్ద తేడా ఏముందో చెప్పాలని ప్రశ్నించారు. ఆదివాసీల హక్కుల రక్షణ కోసం పోరాడుతున్న మవోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పలుమార్లు ప్రకటించినప్పటికి, ఆపరేషన్ కగార్ పేరుతో హత్యకాండకు మొగ్గుచూపడాన్ని దేశంలో మేధావులు, కవులు, రాజకీయ పార్టీలు వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. అడవిలోని జీవరాశులను, పర్యావరణాన్ని దెబ్బతీసే కుట్రపూరితమైన చర్యలను సంఘటితంగా ప్రతి పౌరుడు ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు.

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తాం : ఎమ్మెల్సీ యాదవరెడ్డి



సత్యమేవ జయతే - గజ్వేల్
గజ్వేల్ : ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే రైతుల నుండి కొనుగోలు చేసి అక్కడి నుండి మిల్లులకు తరలించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం ధర్మారెడ్డిపల్లి, మూట్రాజ్‌పల్లి రింగ్‌రోడ్డుపై తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మహిళ రైతులతో మాట్లాడి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల్లోగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అక్కడ నుండి తరలించని పక్షంలో రాజీవ్ రహదారిపై ధాన్యం ట్రాక్టర్‌లతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో రాష్ట్రంలో వరి దిగుబడి పెరిగిందని, కొనుగోలు చేయడంతో ప్రభుత్వం విఫలమయిందన్నారు. రేవంత్‌రెడ్డికి పాలన చేతకాక చేతులెత్తేశారని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో ప్రభుత్వం విఫమయిందని విమర్శించారు.రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మిస్తే అది జీర్ణించుకొలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కక్షకట్టి అవినీతి మచ్చ వేస్తు నోటీసులు పంపడం సిగ్గుచేటన్నారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న ప్రభుత్వం ప్రజలక్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెజాల వెంకటేశంగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గుంటుకు రాజు, నర్సింగరావు, కనకయ్య, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌లో అగ్నివీరుల సత్తా.. ఎంత మంది పాల్గొన్నారో



పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" ప్రపంచ వ్యాప్తంగా ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. అయితే ఈ సైనిక చర్య విజయవంతం కావడంతో అగ్ని వీరులు కీలక పాత్ర పోషించారు. పాకిస్తాన్ దాడులను ఎదుర్కోవడంలో ఈ యువ సైనికులు చూపిన ధైర్యసాహసాలను భారత సైన్యం మెచ్చుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్తాన్ క్షిపణి, డ్రోన్ దాడుల నుంచి భారత సైనిక స్థావరాలను రక్షించడానికి వీరు సహకరించిన తీరు అమోఘమని సైనిక వర్గాలు వెల్లడించాయి.ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలిచివేసింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక చర్యను చేపట్టి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడిలో సుమారు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత పాక్ ప్రతీకార దాడులకు పాల్పడడంతో భారత్ మళ్లీ పాకిస్తాన్‌లోని వైమానిక స్థావరాలపై దాడి చేసి పాక్‌లోని సుమారు 11 ఎయిర్‌బేస్‌లను నాశనం చేసింది. అయితే పాక్ దాడులను భారత్ సైనికులు సమర్థవంగా ఎదుర్కొవడం, ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంలో అగ్నివీరులు కీలక పాత్ర పోషించారని సైనిక వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సుమారు 3000 మంది అగ్నివీరులు గన్నర్లు, ఆపరేటర్లు, భారీ వాహన డ్రైవర్లుగా తమ సేవల్ని అందించారని తెలిపారు. అయితే ఈ అగ్ని వీరులందరూ తాజాగా అగ్నిపథ్ పథకం ద్వారా సైన్యంలో చేరిన 20 ఏళ్ల లోపు యువకులే.పాకిస్తాన్ ప్రతీకార దాడులను తిప్పికొట్టడంతో ఈ అగ్ని వీరులు తీవ్రంగా కృషి చేశారు. ముఖ్యంగా వీరు నాలుగు విభాగాల్లో పనిచేశారు. గన్నర్లుగా, రేడియో ఆపరేటర్లుగా, ఫైర్ కంట్రోల్ ఆపరేటర్లుగా, గన్స్-క్షిపణులు అమర్చిన వాహనాలను నడిపే డ్రైవర్లుగా అగ్ని వీరులు సత్తా చాటారు. ఇండియన్ మేడ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆకాష్‌తీర్ యాక్టివేట్ చేయడానికి, దాన్ని ఆపరేటర్ చేయడానికి కూడా అగ్ని వీరులు సహకారం అందించారు. ఒక్కో యూనిట్‌లో సుమారు 150-200 మంది అగ్నివీరులు పాల్గొన్నారని సైనిక వర్గాలు తెలిపాయి. ఈ ఆపరేషన్ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న అగ్ని వీరులను జమ్మూకాశ్మీర్‌లో విధుల్లోకి తీసుకున్నట్టు తెలిపారు.ఈ అగ్నివీరుల సమన్వయం, వేగవంతమైన ప్రతిస్పందన, ఆపరేషన్ సిందూర్ విజయవం కావడంలో కీలకంగా పనిచేసింది. వీరి పనితీరును సైనిక వర్గాలు సైతం ప్రశంసించాయి. క్షేత్రస్థాయి పోరాటంలో వారు పొందిన శిక్షణ, పరిస్థితులకు అనుగునంగా ప్రవర్తించే వారి నైపుణ్యం సాధారణ సైనికులకు ఏమాత్రం తీసిపోదని వారు తెలిపారు. ఈ ఆపరేష్ సిందూర్ విజయం యువత ప్రతిభను సాయుధ బలగాల్లోకి తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన అగ్నిపథ్ పథకానికి లభించిన ఆమోదం అని వారు అభిప్రాయపడ్డారు. 2022లో ఈ అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ద్వారా 17.5 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువత యువతను భారత సాయుధ బలగాలలో (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) నాలుగు సంవత్సరాల కాలపరిమితితో "అగ్నివీర్"లుగా నియమిస్తారు. ఇందులో 6 నెలల శిక్షణ 3.5 సంవత్సరాల దేశ రక్షణలో పని చేయాల్సి ఉంటుంది. 4 సంవత్సరాల తర్వాత, 25 శాతం మంది అగ్నివీర్లను వారి పనితీరు ఆధారంగా శాశ్వత సైనిక సేవలకు ఎంపిక చేస్తారు. మిగిలినవారు "సేవా నిధి" ప్యాకేజీతో రిటైర్ అవుతారు. రిటైర్మెంట్ తర్వాత వీరికి ఇతర ఉద్యోగాలలో (పోలీసు, భద్రతా సంస్థలు) ప్రాధాన్యత ఇస్తారు.

# ఆపరేషన్ సిందూర్ వర్సెస్ 1971 భారత్-పాక్ వార్.. రెండు మధ్య అసలు నిజం ఇదే!



"నిజం తెలిసి.. నిజాన్ని చూసి కూడా అబద్ధాలను నమ్మడం అన్న రిచర్డ్ పి. ఫెయిన్‌మన్ మాటలు ఇప్పుడు దేశంలో పరిస్థితికి చక్కగా అద్దం పడతాయి. సోషల్ మీడియాతో పాటు కొన్ని సాంప్రదాయ మీడియా సంస్థల్లో వస్తున్న నిరాధారమైన వార్తలు, వాదనలు అలాగే ఉన్నాయి. భారత సైనిక బలగాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైందని చెప్పేందుకు తగిన ఆధారాలన్నీ చూపించాయి.%"నిజం తెలిసి.. నిజాన్ని చూసి కూడా అబద్ధాలను నమ్మడం " అన్న రిచర్డ్ పి. ఫెయిన్‌మన్ మాటలు ఇప్పుడు దేశంలో పరిస్థితికి చక్కగా అద్దం పడతాయి. సోషల్ మీడియాతో పాటు కొన్ని సాంప్రదాయ మీడియా సంస్థల్లో వస్తున్న నిరాధారమైన వార్తలు, వాదనలు అలాగే ఉన్నాయి. భారత సైనిక బలగాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైందని చెప్పేందుకు తగిన ఆధారాలన్నీ చూపించాయి. అయినా సరే.. కొందరు ఈ ఆపరేషన్ గురించి నిరాధారమైన ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారు. పహల్‌గాంలో పర్యాటకుల మతం అడిగి మరీ కాల్చి చంపిన రాక్షసమూకను సంహరించేందుకు చేపట్టిన ఆ ఆపరేషన్‌లో ఉగ్రవాదులను తయారుచేసి భారత్ మీదకు వదులుతున్న పొరుగుదేశం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత జమ్ము-కాశ్మీర్ (%ూశీజీఖ%)లో ఉన్న ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలు, శిక్షణా కేంద్రాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. యావత్ ప్రపంచానికి ఈ విషయం తెలుసు. రుజువులు, సాక్ష్యాలు, ఆధారాలు అన్నీ ఉన్నాయి. ఇందులో మరో చర్చకు అవకాశమే లేదు.ఆ తర్వాత పాకిస్తాన్ కవ్వింపు చర్యలు, డ్రోన్లు, మిస్సైళ్లలో దాడులకు పాల్పడినప్పుడు భారత్ ధీటుగా బదులిచ్చింది. పాక్ ప్రయోగించిన ఒక్క మిస్సైల్‌ను కూడా లక్ష్యానికి చేరక ముందే గాల్లోనే ధ్వంసం చేయడం, మిడతల దండులా దూసుకొచ్చిన డ్రోన్లను ధ్వంసం చేయడం యావత్ ప్రపంచం చూసింది. పాకిస్తాన్‌లోని 11 ఎయిర్‌బేస్‌లతో పాటు రక్షణ స్థావరాలు, ఫార్వార్డ్ పోస్టులు అనేకం ధ్వంసమయ్యాయి. అదే సమయంలో పాకిస్తాన్ కూడా భారత్‌ను దెబ్బకొట్టినట్టు అసత్య ప్రచారం మొదలుపెట్టింది. ఆ దేశ నాయకులు కూడా పదే పదే ఇదే మాట చెప్పుకొచ్చారు. కానీ తమ వాదనలకు ఒక్క నమ్మదగిన ఆధారం కూడా చూపలేకపోయారు.ఇలాంటి పరిస్థితిలో కొందరు "మనవాళ్లు" ఇందిరా గాంధీని నరేంద్ర మోదీని పోల్చుతూ ఎవరు గొప్ప అన్న చర్చ లేవనెత్తారు. మోదీ యుద్ధాన్ని గెలవలేక కాల్పుల విరమణకు ఒప్పుకున్నారని, ఇందిరా గాంధీ 1971 యుద్ధంలో సైన్యాన్ని గెలిపించారని కథనాలు ప్రచారంలోకి తీసుకొచ్చారు. రాజకీయ చర్చ, ఊహాగానాలను కాసేపు పక్కన పెట్టి, 1971 యుద్ధంలో మనం ఏమి సాధించామన్నది ఓసారి లోతుగా విశ్లేషిద్దాం..మనం బంగ్లాదేశ్‌ను విడిపించి, రాత్రికి రాత్రి ఇజ్రాయెల్, సోవియట్ యూనియన్‌తో పాటు దానికి గుర్తింపు తీసుకొచ్చాం. తూర్పు బెంగాల్‌లో హిందువులు, ముస్లింలపై జరుగుతున్న ఊచకోతను నిలువరించగలిగాం. అమెరికా-రష్యా కూటముల మధ్య నెలకొన్న కోల్డ్ వార్ సమయంలో భారత్‌ను శత్రు శక్తులు చుట్టుముట్టే అవకాశాన్ని తొలగించాం. అంతేకాదు, భారత్‌కు వచ్చిన శరణార్థులను ఆదరించాం. నిజానికి ఈ చర్య దేశంపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపింది. చాలామంది శరణార్థులు బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లారు. ముఖ్యంగా ఇస్లామిస్టుల టార్గెట్‌లో ఉన్న హిందువులు కూడా వెనక్కి వెళ్లారు. కానీ, బంగ్లాదేశ్‌లో మిగిలిన హిందువులు అప్పటి నుంచి ఉనికి కోసం పోరాడుతూ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.బంగ్లాదేశ్‌ను దౌత్యపరంగా కాపాడుకోలేకపోయాం. ముజీబ్ రహమాన్‌ను విడిచిపెట్టడంతో పాటు 93,000 మంది పాక్ యుద్ధ ఖైదీలను విడుదల చేశాం. ముజీబ్ 1946లో గ్రేటర్ కోల్‌కతా హత్యాకాండలో ముస్లిం లీగ్ నాయకుడిగా పాత్ర పోషించాడు. భారతదేశం ఈ యుద్ధంలో 3,000 మంది సైనికులను కోల్పోయింది. మరో 12,000 మంది సైనికులు గాయపడ్డారు. ఇది మన బాధాకరమైన నష్టం. అదే సమయంలో "మిస్సింగ్ 54" సైనికులను తిరిగి తీసుకురాలేకపోయాం. వారిని పాకిస్తాన్ గూఢచర్యానికి ఉపయోగించింది.

అలాగే పండిట్ నెహ్రూ అమలు చేస్తూ వచ్చిన అలీన విధానం (అటు సోవియట్, ఇటు అమెరికాతో సమాన దూరం) కొనసాగించలేకపోయాం. 1971 యుద్ధం గెలిచిన తర్వాత మన దౌత్యం ఎందుకు విఫలమైంది? అన్న ప్రశ్నకు "మిత్రోఖిన్ ఆర్కైవ్స్" నుంచి ఒక విషయం తెలుస్తుంది. 1992లో పశ్చిమ దేశాలకు కేజీబీ అధికారి వాసిలీ మిత్రోఖిన్ రాసిన లేఖలు గమనిస్తే, ఇందిరా గాంధీ సోవియట్‌లకు (కోడ్ నేమ్: వానో) సహకరించారని, కాంగ్రెస్‌లోని దేశభక్త నాయకులను పక్కనపెట్టడానికి కేజీబీ ముఖ్య పాత్ర పోషించిందని తెలుస్తోంది. ఈ విషయం భారత రాజకీయాల్లో ఎప్పుడూ చర్చకు రాలేదు. వాజ్‌పేయి 2004 ఎన్నికల సమయంలో ఒక ఇంటర్వ్యూలో ఇందిరా గాంధీని సిమ్లా ఒప్పందంపై సంతకం చేయవద్దని చెప్పానని అన్నారు. ఆయన రాజనీతిజ్ఞత కారణంగా అంతకంటే ఎక్కువ రహస్యాలను వెల్లడించలేదు. ఐదు దశాబ్దాల తర్వాత, సిమ్లా ఒప్పందం చారిత్రక తప్పిదం లాంటిదని తేలింది. ఇది కాశ్మీర్ అంశాన్ని నెహ్రూ ఐక్యరాజ్య సమితి ముందుకు తీసుకెళ్లడం వంటి తప్పిదమని తేలింది.

ప్రస్తుత పరిస్థితుల్లో, భారత్ ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంది. విజ్ఞత కలిగిన ఏ నేతయినా.. పాకిస్తాన్ లాంటి విఫల రాష్ట్రంతో సైనిక యుద్ధం అనవసరమనే అంటారు. మన ప్రధాన లక్ష్యం పహల్గామ్‌లో 26 మంది ముస్లీమేతర పర్యాటకుల మరణానికి తగిన గుణపాఠం నేర్పడం. అదే జరిగింది. కానీ పాకిస్తాన్ తాను వేరు, ఉగ్రవాదం వేరు కాదని నిరూపించుకుంది. ఉగ్రవాద స్థావరాలపై దాడిని తమపై జరిగిన దాడిగా భావించింది. భారత్‌పై క్షిపణి దాడులకు తెగబడింది. భారత్ ఆత్మరక్షణ చర్యల్లో భాగంగా జరిపిన ఎదురుదాడిలో పాకిస్తాన్‌లోని అనేక ఉగ్రవాద కేంద్రాలను, లెక్కలేనన్ని ఉగ్రవాదులను, పాక్ వైమానిక స్థావరాలను, సైనిక బేస్‌లను ధ్వంసం చేసి, పాకిస్తాన్ ఆకాశ ఆధిపత్యాన్ని తుడిచిపెట్టింది. ఇది పాకిస్తాన్‌కు భారీ ఆర్థిక, వ్యూహాత్మక ఎదురుదెబ్బ. బలూచిస్తాన్ ఇప్పటికే పాక్ ప్రభుత్వ నియంత్రణలో లేదు. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా కూడా త్వరలో అదే దారిలో పోతోంది. ఇప్పుడు మిగిలిన యుద్ధం పీఓకే తిరిగి స్వాధీనం చేసుకోవడం మాత్రమే..!

# పహల్గామ్ దాడి వెనుక పాక్ ఆర్మీ చీఫ్ మతతత్వం: జైశంకర్ సంచలన ఆరోపణ

**మతం అడిగి 26 మంది పౌరులను ఉగ్రవాదులు చంపారని వెల్లడి**

**కశ్మీర్‌కు ఆర్థిక మూలాధారమైన పర్యాటకాన్ని దెబ్బతీసే కుట్ర అన్న జైశంకర్**

**ఆర్మీ చీఫ్ అభిప్రాయాలకు, ఉగ్రవాదుల చర్యలకు మధ్య సంబంధం ఉందని వ్యాఖ్య**



జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తీవ్ర మతతత్వ దృక్పథం ఉందని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఆరోపించారు. ఆ ఉగ్రదాడికి దారితీసింది మునీర్ యొక్క మతతత్వమేనని ఆయన అన్నారు. ఈ దాడిలో ఉగ్రవాదులు మతాన్ని ప్రాతిపదికగా చేసుకుని 26 మంది అమాయక పౌరులను దారుణంగా హత్య చేశారని ఆయన గుర్తుచేశారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన పర్యాటకాన్ని దెబ్బతీయడానికి, ఉద్దేశపూర్వకంగా మత ఘర్షణలు సృష్టించడానికే ఈ దాడికి పాల్పడ్డారని జైశంకర్ ఒక డచ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ప్రస్తుతం ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి పొందారు) ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా ఆయన మతతత్వ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. "తాము హిందువుల కంటే భిన్నమని మీ పిల్లలకు బోధించండి" అని పాక్ పౌరులకు మునీర్ పిలుపునివ్వడం, కశ్మీర్‌ను పాకిస్థాన్ 'జీవనాడి'గా అభివర్ణించడం వంటివి ఉద్రిక్తతలను మరింత పెంచాయని జైశంకర్ పేర్కొన్నారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు, ఉగ్రవాదుల చర్యలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఇదే సమయంలో, పీఓకే భారత్‌లో అంతర్భాగమని, దానిని పాకిస్థాన్ తిరిగి అప్పగించాలని జైశంకర్ మరోసారి డిమాండ్ చేశారు.

## దేశంలో గరిష్టంగా పెరిగిన మృగరాజుల సంఖ్య.. మొత్తం ఎన్ని ఉన్నాయంటే?



దేశంలో సింహాల జనాభా మూడో వంతుకు పైగా పెరిగినట్లు గుజరాత్ అటవీ శాఖవిడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. తాజాగా దేశంలో సింహాల సంఖ్య 891కి చేరుకుందని తెలిపింది. 2020-25 మధ్య ఐదేళ్లలో దాదాపు 32 శాతం సింహాల జనాభా పెరిగినట్లు వెల్లడించింది. వీటిల్లో ఆడ సింహాల సంఖ్య 27 శాతం పెరిగి 330కి చేరుకున్నాయి..భారతదేశంలో సింహాల జనాభా మూడో వంతుకు పైగా పెరిగినట్లు గుజరాత్ అటవీ శాఖ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. తాజాగా దేశంలో సింహాల సంఖ్య 891కి చేరుకుందని తెలిపింది. 2020-25 మధ్య ఐదేళ్లలో దాదాపు 32 శాతం సింహాల జనాభా పెరిగినట్లు వెల్లడించింది. వీటిల్లో ఆడ సింహాల సంఖ్య 27 శాతం పెరిగి 330కి చేరుకున్నాయి.భారతదేశంలో సింహాల జనాభా మూడో వంతుకు పైగా పెరిగినట్లు గుజరాత్ అటవీ శాఖ బుధవారం (మే 21, 2025) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. తాజాగా దేశంలో సింహాల సంఖ్య 891కి చేరుకుందని తెలిపింది. 2020-25 మధ్య ఐదేళ్లలో దాదాపు 32 శాతం సింహాల జనాభా పెరిగినట్లు వెల్లడించింది. వీటిల్లో ఆడ సింహాల సంఖ్య 27 శాతం పెరిగి 330కి చేరుకున్నాయి.గిర్ నేషనల్ పార్క్, పానియా వన్యప్రాణుల అభయారణ్యంలో గరిష్ట సంఖ్యలో 394 సింహాలు ఉన్నట్లు పేర్కొంది. 1995లో 304గా ఉన్న ఆసియా సింహాల జనాభా గత మూడు దశాబ్దాలుగా క్రమంగా పెరిగినట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అన్నారు. 2020లో ఇవి 674గా ఉండగా, ఇప్పుడు అది 891కి పెరిగింది. అయితే ఇవి వాటి ఆఫ్రికన్ జాతి కంటే కొంచెం చిన్నవిగా ఉన్నట్లు పేర్కొన్నారు. వేట, అక్రమ రవాణా కారణంగా 1913 నాటికి వీటి జనాభా కేవలం 20కి పడిపోయింది. కానీ ఇప్పుడు గుజరాత్‌లోని విశాలమైన గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో ఇవి అధిక సంఖ్యలో కనిపిస్తున్నాయి. ఇక్కడ అవి పొడి ఆకురాల్చే అడవులు, బహిరంగ గడ్డి భూములలో స్వేచ్ఛగా తిరుగుతున్నాయని అన్నారు.

గిర్ నేషనల్ పార్క్, పానియా వన్యప్రాణుల అభయారణ్యంలో గరిష్ట సంఖ్యలో 394 సింహాలు ఉన్నట్లు పేర్కొంది. 1995లో 304గా ఉన్న ఆసియా సింహాల జనాభా గత మూడు దశాబ్దాలుగా క్రమంగా పెరిగినట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అన్నారు. 2020లో ఇవి 674గా ఉండగా, ఇప్పుడు అది 891కి పెరిగింది. అయితే ఇవి వాటి ఆఫ్రికన్ జాతి కంటే కొంచెం చిన్నవిగా ఉన్నట్లు పేర్కొన్నారు. వేట, అక్రమ రవాణా కారణంగా 1913 నాటికి వీటి జనాభా కేవలం 20కి పడిపోయింది. కానీ ఇప్పుడు గుజరాత్‌లోని విశాలమైన గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో ఇవి అధిక సంఖ్యలో కనిపిస్తున్నాయి. ఇక్కడ అవి పొడి ఆకురాల్చే అడవులు, బహిరంగ గడ్డి భూములలో స్వేచ్ఛగా తిరుగుతున్నాయని అన్నారు.

సంవత్సరాల తరబడి ప్రభుత్వ సమిష్టి ప్రయత్నాల ఫలితంగా, సింహాల జనాభా క్రమంగా పెరుగుతోంది. తాజా సింహాల జనాభా లెక్కింపు ప్రక్రియలో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 35 వేల చదరపు కిలోమీటర్లు (13,513 చదరపు మైళ్ళు) విస్తరించింది. గుజరాత్ రాష్ట్ర వన్యప్రాణి బోర్డు మాజీ సభ్యుడు ప్రియవ్రత్ గధ్వి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన విజయవంతమైన పరిరక్షణ కార్యక్రమాల కారణంగా ఇది సాధ్యమైందని అన్నారు.

సంవత్సరాల తరబడి ప్రభుత్వ సమిష్టి ప్రయత్నాల ఫలితంగా, సింహాల జనాభా క్రమంగా పెరుగుతోంది. తాజా సింహాల జనాభా లెక్కింపు ప్రక్రియలో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 35 వేల చదరపు కిలోమీటర్లు (13,513 చదరపు మైళ్ళు) విస్తరించింది. గుజరాత్ రాష్ట్ర వన్యప్రాణి బోర్డు మాజీ సభ్యుడు ప్రియవ్రత్ గధ్వి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన విజయవంతమైన పరిరక్షణ కార్యక్రమాల కారణంగా ఇది సాధ్యమైందని అన్నారు.

అలాగే అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసించే స్థానిక ప్రజల మద్దతు కూడా మరొక కారణమని అన్నారు. వీరు సింహాల పరిరక్షణలో కీలకంగా సహాయపడ్డారని ఆయన అన్నారు. కానీ సంఖ్యలు పెరుగుతున్నప్పటికీ ఆసియా సింహాలు ఒకే చోట ఒకే జనాభా నుంచి ఉత్పన్నమయ్యే జన్యు సంతానోత్పత్తి ముప్పును ఎదుర్కొంటున్నాయని పరిరక్షణ సంస్థ %ఔఔఖీ% హెచ్చరిస్తోంది.

అలాగే అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసించే స్థానిక ప్రజల మద్దతు కూడా మరొక కారణమని అన్నారు. వీరు సింహాల పరిరక్షణలో కీలకంగా సహాయపడ్డారని ఆయన అన్నారు. కానీ సంఖ్యలు పెరుగుతున్నప్పటికీ ఆసియా సింహాలు ఒకే చోట ఒకే జనాభా నుంచి ఉత్పన్నమయ్యే జన్యు సంతానోత్పత్తి ముప్పును ఎదుర్కొంటున్నాయని పరిరక్షణ సంస్థ %ఔఔఖీ% హెచ్చరిస్తోంది.

సింహాల జనాభా దేశానికే గర్వకారణం. ముఖ్యంగా గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో మనుషులు, జంతువులు కలిసి జీవిస్తున్నారు. ఈ అభయారణ్యంలోని జంతువుల మధ్య పశువుల పెంపకం చేసే ఒక తెగ నివసిస్తుంది. ఈ ప్రాంతంలో సింహాలు హైవేను దాటేటప్పుడు రోడ్డుపై వాహనదారులు వేచి చూడటం సాధారణంగా కనిపించే దృశ్యం. ఈ అభయారణ్యంలో కనిపించే చిరుతలు, పాంథర్లు, ఇతర పెద్ద పిల్లులతో పాటు సింహాలు కూడా ఉన్నాయి. దీంతో ఇది ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణగా నిలిచింది.ప్రతి సంవత్సరం దాదాపు 5, 50,000 మంది పర్యాటకులు వన్యప్రాణుల ఉద్యానవనాన్ని సందర్శిస్తున్నారు. ఈ ఆసియా సింహాలు ప్రస్తుతం ఒకే ఉప జనాభాగా ఉన్నందున.. ఇవి తరచూ అడవి సంభవించే కార్చిచ్చుల కారణంగా అంతరించిపోయే ప్రమాదంలో పడుతున్నాయి.

సింహాల జనాభా దేశానికే గర్వకారణం. ముఖ్యంగా గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో మనుషులు, జంతువులు కలిసి జీవిస్తున్నారు. ఈ అభయారణ్యంలోని జంతువుల మధ్య పశువుల పెంపకం చేసే ఒక తెగ నివసిస్తుంది. ఈ ప్రాంతంలో సింహాలు హైవేను దాటేటప్పుడు రోడ్డుపై వాహనదారులు వేచి చూడటం సాధారణంగా కనిపించే దృశ్యం. ఈ అభయారణ్యంలో కనిపించే చిరుతలు, పాంథర్లు, ఇతర పెద్ద పిల్లులతో పాటు సింహాలు కూడా ఉన్నాయి. దీంతో ఇది ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణగా నిలిచింది.ప్రతి సంవత్సరం దాదాపు 5, 50,000 మంది పర్యాటకులు వన్యప్రాణుల ఉద్యానవనాన్ని సందర్శిస్తున్నారు. ఈ ఆసియా సింహాలు ప్రస్తుతం ఒకే ఉప జనాభాగా ఉన్నందున.. ఇవి తరచూ అడవి సంభవించే కార్చిచ్చుల కారణంగా అంతరించిపోయే ప్రమాదంలో పడుతున్నాయి.

## ఢిల్లీలో వడగళ్ల వాన భీభత్సం.. జన జీవనం అస్తవ్యస్తం.. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం..



రోహిణీ కార్తిలో ఎండలు మండుతూ ఉండాల్సిన సమయంలో వర్షాలు పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో సహా దేశ రాజధాని ఢిల్లీలోనూ భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. గాలికి అనేక ప్రాంతాల్లో హోర్డింగ్‌లు విరిగిపడ్డాయి.వర్షం, గాలుల కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. విజయ్‌చౌక్ దగ్గర వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది.%ఢిల్లీలో వడగళ్లతో కుంభవృష్టి కురిసింది. ముందుగా రెడ్ అలర్ట్ జారీ చేసినట్లుగా వరుణుడు విరుచుకుపడ్డాడు. ఈదురు గాలులతో కూడిన వర్షం, ఆ వెంబడే వడగళ్లు పడటంతో ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సఫ్దర్‌గంజ్ ఏరియాలో గంటకు 79 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయగా, సెంట్రల్ ఢిల్లీ, గోల్ మార్కెట్, లోడి రోడ్‌లో కూడా వడగండ్లు పడ్డాయి.మెట్రో ట్రాక్‌పై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులు, వడగళ్ల వాన కారణంగా మెట్రో రైల్ సేవలకు అంతరాయం ఏర్పడింది, ట్రైన్స్ ఆలస్యం నడిచాయి.చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాల కారణంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా జోరు వానలు కురుస్తున్నాయి. అసోం రాష్ట్రంలోని గువహటిలో జోరు వానలు కురుస్తున్నాయి. రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి జనావాసాలు కాస్తా.. జలావాసాలుగా మారాయి.యూపీలోని గోరఖ్‌పూర్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది.

## జనసేన రాష్ట్ర శిక్షణ శిబిరం మే 26 నుండి 31 వరకు



జనసేన రాష్ట్ర శిక్షణ శిబిరం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలో మే 26. నుండి 31 వరకు జరుగుతున్నాయిఈరోజు చేవెళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వాల్ పోస్టర్లను సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓట్ల సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శిలు సత్తిరెడ్డి పి సుధీర్ కే శ్రీను ఎన్ జంగయ్య మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల మక్బూల్ శివ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అభయ అరణ్య వీరాంజనేయ స్వామి కి ఆకు పూజలు, సింధూర అభిషేకాలు.

హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని కొల్లాపూర్ మండలము సోమశిల గ్రామం వెళ్లే రహదారి





లో అటవీ ప్రాంతం లో వెలిసి ఉన్న శ్రీ అభయ అరణ్య వీరాంజనేయ స్వామి కి భజరంగ్ దళ్ సభ్యులు, భక్తులు గురువారం రోజు ఆకు పూజలు, సింధూర పూజలను నిర్వహించారు. ఈ సందర్భం గా భజరంగ్ దళ్ నాగర్ కర్నూల్ జిల్లా సంయోజక్ భజ రంగ్ దళ్ పురేందర్ మాట్లాడుతూ హిందువుల ఎజెండా కాషాయ జెండా కావాలి అని, హిందుత్వం మన నినాదం, హిందుత్వం మన అందరి సిద్దాంతం కావాలి అని, రాజకీయ పార్టీల ఎజెండా ఏది వున్నా గాని మన హిందూవు ల ఏజెండా కాషాయం జెండా కావాలి అని ఆయన హిందూ బంధువులకు పిలుపునిచ్చారు.జై శ్రీరామ్, రామలక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్ కి అనే నినాదం తో హిందు సమాజం కలిసి ముందుకు నడువలసిన అవసరం ఉంది అని ఆయన అన్నారు.శ్రీ రాముని భజనలు రాముని సంకీర్తనలు ఎక్కడైతే జరుగుతాయో అక్కడ తప్పక హనుమ భజన చేస్తూ వుంటాము, మనకు హనుమతుడు కనపడకపోవచ్చు కానీ తన స్వామీ శ్రీ రాముని సంకీర్తన ఎక్కడైతే జరుగుతుందో అక్కడ హనుమాన్ తనను తాను మైమరచిపోయి అక్కడె కూర్చుండిపోతాడు అని భజరంగ్ దళ్ పురేందర్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆకు పూజ, సింధూర పూజ ,కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు శ్రీ అభయ అరణ్య వీరాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణం లో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం లో భజరంగ్ దళ్ కొల్లాపూర్ పట్టణ సంయోజక్ పులి భరత్, శివ కృష్ణ, మహేష్,రవి, రఘు, శివ, చిన్న, అశోక్, చరణ్, శివ మణి, నవీన్, ప్రశాంత్, కార్తీక్, శ్రీరామ్, సాయిరాం, వంశీ, గణేష్, సనీ, చిన్న, శ్రీయన్, కన్న, శాశంక్ , సందీప్, జగన్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బయో సైన్స్ రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన నాగర్ కర్నూల్ జిల్లా బయో సైన్స్ ఉపాధ్యాయులు..

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నకు వచ్చిన బయో సైన్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



ని నల్లమల బయోసైన్స్ ఫోరం తరపున గురువారం రోజు బయో సైన్స్ ఉపాధ్యాయులు ఘనం గా సన్మానించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం లో పాల్గొనేందుకు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రము నకు తెలంగాణ రాష్ట్ర బయో సైన్స్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వచ్చారు.

ఈ సందర్భం గా నాగర్ కర్నూల్ జిల్లా బయో సైన్స్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి డి.ఎస్.ఓ రాజశేఖర్ రావు, కోర్స్ డైరెక్టర్ శోభారాణి, ఆర్పీలు సుబ్బయ్య, కిరణ్ రాజశేఖర్, శ్రీనివాసులు, శివానంద్ చారి, కోడేరు మండల బయోసైన్స్ ఫోరం అధ్యక్షులు అల్వాల్ అర్జున్ గౌడ్, ఫోరమ్ సభ్యులు సురేందర్ గౌడ్, శ్రీనివాసులు, మునీశ్వర్ తదితర ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి కి శాలువా కప్పి ఘనం గా సన్మానించారు.

# భాగ్య రెడ్డి వర్మ ఆశయాల సాధన, అమలు కొరకు కృషి చేస్తాం..

భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కొరకు ఆయన ఆశయాల అమలు కొరకు కృషి చేస్తామని తెలంగాణ మాల మహానాడు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కలమంద శేఖర్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ (1888 మే22వ–(1939 ఫిబ్రవరి 18), జయంతి సందర్భం గా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర గురువారం ఉదయం భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి కలమంద శేఖర్, కలమంద కురుమయ్య, సందీప్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భం గా కలమంద శేఖర్ మాట్లాడుతూ భాగ్య రెడ్డి వర్మ ( అసలు పేరు మాదరి భగయ్య) ప్రముఖ సంఘసంస్కర్త రాజకీయ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త అని ఆయన హైదరాబాదు లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అంటరాని తనం నిర్మూలన కొరకు జోగిని దేవదాసి వ్యవస్థల రద్దు కొరకు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. హైదరాబాద్ ప్రాంతం లో 19 12 లో ఆది హిందూ ఉద్యమాన్ని భాగ్య రెడ్డి వర్మ ప్రారంభించారని ఆ తర్వాత 19 24 లో ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ను స్థాపించి ఈ సంస్థ నిజాం ప్రభుత్వం లో హైదరాబాదులో (ఆధునిక తెలంగాణ లో) అణగారిన వర్గాల సామాజిక సంస్కరణల కోసం పనిచేశారని కలమంద శేఖర్ అన్నారు. భాగ్య రెడ్డి వర్మ విద్య వ్యాప్తి కొరకు దళితుల పిల్లల విద్య కోసం 1910లో పాఠశాలలు ప్రారంభించారని, కొద్ది కాలం లోనే 25 కేంద్రాలలో 2000 మంది విద్యార్థులు చదువుకునేందుకు భాగ్యరెడ్డి వర్మ కృషి చేశారని కలమంద శేఖర్ అన్నారు.



# నంబాల ఎన్ కౌంటరపై, ఆపరేషన్ కగార్ ఘటనల అన్నింటిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

### లేనిపక్షంలో సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలి

### - కూనంనేని సాంబశివరావు.

నిన్న ఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. నంబాల ఎన్ కౌంటర్ పై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ వయసులో అడివిలో ఉన్నారా? లేదా తీసుకెళ్లి అక్కడ మట్టుపెట్టారా అనే కథనాలు వస్తున్నాయన్నారు. దీంతోపాటు గత కొంతకాలంగా జరుగుతున్న మావోయిస్టుల, ఆదివాసీల ఎన్ కౌంటర్ల పై కూడా విచారణలో చేర్చాలని, ఆపరేషన్ కగార్ మొదలైన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన విచారణ అంశంలో చేర్చాలని కోరారు. నిన్నటి ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్ కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని



మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని సాంబశివరావు తెలిపారు.

# పాదుకా దీక్ష తీసుకుంటున్న భక్తులు

### మానసా దేవి ఆలయంలో స్వర్ణ యుగ కార్యక్రమం..

### -శ్రీ సర్వదేవపరంకరుణ పరంజ్యోతి అమ్మ భగవాన్ విశ్వ గురు కార్యక్రమం.

### - పాదుకల ద్వారా ఐశ్వర్య దీక్ష తీసుకున్న భక్తులు

మండలంలోని కాసింపేట గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ మానసా దేవి అపురూప లక్ష్మి ఆరవ శక్తిపీఠం మహా క్షేత్రంలో శ్రీ సర్వదేవపరం కరుణ పరంజ్యోతి స్వర్ణ యుగం కార్యక్రమాన్ని శ్రీ అమ్మ భగవాన్ భక్తులు బుధవారం నిర్వహించారు. ముందుగా గర్భగుడిలోని మానసా దేవి అపురూప లక్ష్మి అమ్మవార్లతోపాటు శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ కు మంగళ హారతి ఇచ్చి కార్యక్రమం ప్రారంభించారు. ఇహం,పరం లో జరిగే మనిషి యొక్క జీవన విధానంపై , కారణం లేని ఆనందం, ఐశ్వర్యం, అభివృద్ధి పై లైవ్ కార్యక్రమాన్ని భక్తులు వీక్షించారు. అనంతరం భక్తులు భగవాన్ పాదుకా స్పర్శ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఆలయ చైర్మన్ ఎలేటి చంద్రారెడ్డి, అయ్యవార్లను



భగవాన్ సేవకులు సన్మానం చేశారు. మాదాపూర్ అమ్మ భగవాన్ క్లస్టర్ ఇంచార్జ్ సతీష్ రెడ్డి, మాదాపూర్ టెంపుల్ ఇంచార్జ్ తోట రామచంద్రరావు మంజులాజీ, కార్యక్రమ ఆర్గనైజర్ ఓరుగంటి సంపత్, భక్తులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో అక్రమ నిర్మాణాలు కూల్చేసిన హైడ్రా

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని పీర్జాదిగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను తొలగించారు. తెల్లవారుజాము నుంచి హైడ్రా ఈ కూల్చివేతలు చేపట్టింది.పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లపై హైడ్రా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడి రహదారులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో స్పందించిన ఆయన స్వయంగా స్థలాలను పరిశీలించారు. ఈక్రమంలో ఆయన ఆదేశాలతో గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్‌లోని సర్వే నంబర్లు 1, 10, 11లోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు.



## ఎడిటోరియల్

# నియంతలను తలదన్నిన నెతన్యాహు

నియంతల ఏలుబడిలో పౌరహక్కులకు తావు ఉండదు. మంచీ, మానవత్వానికి చోటు దొరకదు. నిరంకుశత్వానికే అక్కడ అగ్రతాంబూలం. కానీ, నేటి ఆధునిక యుగంలో ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలను తలదన్నే దేశాలున్నాయంటే నమ్మశక్యం కాదు. అలాంటి దేశాల జాబితాలో అగ్రస్థానం ఇజ్రాయెల్ దేనంటే ఆశ్చర్యపోనక్కరలేదు. పేరుకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న ఈ దేశంలో అధికార పీఠంపై కూర్చున్నది అక్షరాలా ఓ నియంత. ఆ పెద్దమనిషి పేరు బెంజమిన్ నెతన్యాహు. ఆయన నేతృత్వంలో గాజాపై గత 18 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండలో 52 వేల మందికి పైగా అసువులు బాశారు. లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. అయినా ఆయన యుద్ధకాంక్ష మాత్రం తీరలేదు సరికదా, రానురాను మరింత పెచ్చరిల్లుతోంది. గాజాపై 'పరిపూర్ణ విజయం' సాధించేవరకూ విశ్రమించబోనని ఇటీవల ఆయన చేసిన శపథమే ఇందుకు ఉదాహరణ. 'గాజాను మొత్తం స్వాధీనం చేసుకుంటాం.అక్కడ నెలకొన్న కరవు పరిస్థితులను నివారించవలసి ఉంది' అంటూ ఆయన తాజాగా చేసిన ప్రకటన గిచ్చి జోలపాడటమనే సామెతను గుర్తు చేయక మానదు. గాజాను ఇంతటి దుర్భర స్థితిలోకి నెట్టిన నెతన్యాహు ఇప్పుడు దానిని బాగు చేస్తామనడాన్ని చూసి ముక్కున వేలేసుకోనివారు ఉండరు. గాజాలో ప్రస్తుత పరిస్థితిని వర్ణించడానికి మాటలు చాలవు. ఎక్కడ చూసినా శిథిల భవనాలు, బక్కచిక్కిన మనుషులు. ఆకలి బాధను తట్టుకోలేక కళ్లముందే బిడ్డలు చనిపోతుంటే ఏడవడానికి కూడా ఓపికలేని మాతృమూర్తులను చూస్తే ఎవరికైనా గుండె చెరువుకాక మానదు. గాజాకు తక్షణ మానవతాసాయం అందకపోతే, రానున్న 48 గంటల్లో 14వేల మంది చిన్నారులు క్షుద్బాధతో చనిపోయే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిందంటే, అక్కడి పరిస్థితి ఎంత భీతావహంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

కానీ నెతన్యాహు మనసు మాత్రం కరగడం లేదు. గత కొన్ని నెలలుగా మానవతాసాయంపై ఉక్కుపాదం మోపిన ఆ పెద్దమనిషి, ఐక్యరాజ్య సమితి హెచ్చరికతోనూ దిగిరాకపోగా, పరిమితి సాయానికి మాత్రమే అనుమతినిస్తామనడం కరడుగట్టిన రాక్షసత్వానికి నిదర్శనం. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా యుద్ధం ప్రారంభించిన నెతన్యాహు ఆ లక్ష్యానికి ఎగనామం పెట్టి, ఆస్పత్రులు, శరణార్థి శిబిరాలపైనా యథేచ్ఛగా బాంబుల వర్షం కురిపిస్తూ అమాయకుల ప్రాణాలు హరిస్తున్నారు. ఇప్పటివరకూ ఇజ్రాయెల్ సైన్యం హతమార్చిన యాభైరెండు వేలమందిలో హమాస్ ఉగ్రవాదులు ఎంతమందో ఆయన చెప్పగలరా? జనవరి నెలలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలో తొక్కి మళ్లీ యుద్ధానికి సిద్ధపడిన నెతన్యాహు ప్రధాన లక్ష్యం గాజా ఆక్రమణే. గాజాను స్వాధీనం చేసుకుని, కరవు పరిస్థితులను నివారిస్తామని నెతన్యాహు చెబుతుండగా, అక్కడి ప్రజలను వేరే చోటికి తరలించి, గాజాను అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు.మొత్తానికి ఇద్దరికీ ఒకటే లక్ష్యం.. గాజాను హస్తగతం చేసుకోవడం. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టీ పట్టగానే ఆధునిక శాంతిదూత అవతారమెత్తిన ట్రంప్, రష్యా- ఉక్రెయిన్‌బీ హమాస్- ఇజ్రాయెల్ యుద్ధాలపై గుడ్లురిమారు. తక్షణమే యుద్ధవిరమణ జరగకపోతే జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కానీ, వాస్తవంలో తాను ఆశించింది జరగకపోగా, ఇజ్రాయెల్‌ను కనీసం చర్చల వేదికపైకి కూడా రప్పించలేకపోతున్నారు. అంతెందుకు, గాజాపై ఇజ్రాయెల్ అమానుష కాండను తాజాగా బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా ముక్తకంఠంతో ఖండించగా అమెరికా వాటితో గొంతు కలపకపోవడం దేనికి సంకేతం? ఇజ్రాయెల్‌తో స్వేచ్ఛా వాణిజ్య చర్చలను సైతం నిలిపివేసి, బ్రిటన్ తన నిబద్ధతను చాటుకోవడం ప్రశంసనీయం.

# ప్రైవేట్ చదువులు భారమేనా!



ప్రైవేటు బడి ( ఫీజు భారమైంది. అక్షరాలు దిద్దించడానికే లక్షలు దాటింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5% దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95% మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వత్రా ఇదే పరిస్థితి. ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే సైతం నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టారీతిగా ఏటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు.దీంతో పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులకు తడిసి మోపెడవుతున్నది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 44 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలో గత మూడేళ్లలో ఫీజులు 50 నుంచి 80 శాతం పెరిగాయని చెప్పినట్లు సర్వే నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న 309 జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93 శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను అవకాశంగా మలుచుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వివిధ పేర్లతో బురిడీ కొట్టిస్తున్నాయి. దీంతో అత్యాశకుపోయి లక్షలు కుమ్మరిస్తూ భారం భరిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఒకప్పుడు గ్రామర్, కాన్సెప్ట్ స్కూళ్లు అంటేనే అదేదో బ్రహ్మ పదార్థంలా చూసేవారు.

ఇప్పుడు కాన్సెప్ట్ పోయి టాలెంట్, టెక్నో, ఇ- టెక్నో, డిజి, మోడల్ స్కూల్, ఐఐటి, జెఇఇ, సివిల్స్ ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను ఊహా లోకంలోకి తీసుకెళ్లేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30% ఫీజులను (%జూతీఱజుఖ్వ వసబఘ్‌ఱశీఅం%) యాజమాన్యాలు యథేచ్ఛగా పెంచుతూ వెళ్తున్నాయి. జీవో నెంబర్ 91 ప్రకారం దరఖాస్తు రుసుం రూ. 100, అడ్మిషన్ ఫీజు రూ. 500 మాత్రమే తీసుకోవాలి. పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టరాదు. సెక్షన్ - 8(1) ప్రకారం విద్యా సంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటి, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఇ -టెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జిఒ 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి. అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క కార్పొరేట్ విద్యా సంస్థల్లో అగ్నిమాపక సామగ్రిని పెట్టడం లేదు. కనీసం నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా చెప్పకుండా, పరిమితి లేకుండా ఫీజులను వాళ్లే నిర్ణయించేస్తున్నారు. చాలా పాఠశాలల్లో ఎత్తయిన గోడలు, ఎసి తరగతి గదులు, ప్రత్యేకమైన టేబుళ్లు, కుర్చీలు, ఎసి బస్సులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ మెటీరియల్ చూపి, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. సాధారణంగా, టైర్ 1, టైర్ 2 నగరాల్లో ప్రైవేట్ స్కూళ్ల ట్యూషన్ ఫీజులు ప్రతి నెలా రూ. 2,500 నుండి రూ. 8,000 వరకు ఉంటాయి. కొన్ని స్కూళ్లు వార్షిక ఫీజులు కూడా విధిస్తాయి. ఇవి ఒక్కో స్కూల్‌కి ఒక్కో విధంగా ఉంటాయి. ఉదాహరణకు ముస్సోరీలోని వుడ్‌స్టాక్ స్కూల్ భారతదేశంలో అత్యంత ఖరీదైన పాఠశాలలలో ఒకటి. వార్షిక ఫీజులు రూ. 18 లక్షలకు చేరుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూల్ ఫీజులు తల్లిదండ్రులకు ఒక ప్రధాన అంశం. ఫీజులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్చడానికి వెనకడుగు వేస్తున్నారు.

కొన్ని రాష్ట్రాలు, నగరాలు ఫీజులను నియంత్రించడానికి చట్టాలు, నిబంధనలు తీసుకువచ్చాయి. కానీ మన రాష్ట్రంలో విద్యా కమిషన్ వున్నా స్కూల్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు. విద్యార్థుల నుండి తీసుకున్నటువంటి ఫీజులో పాఠశాల నిర్వహణ, విద్యుత్, అద్దె ఖర్చులు, 15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి. 15 శాతం ఫీజును స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్య నిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది. 2008 జిఒ నెం. 90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. దీనికి కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలి. ఈ కమిటీ పాఠశాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితి చూసి ఎంత ఫీజులు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వపరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జిఒ నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజురోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు. ఫీజుల నియంత్రణ, టీచర్ల నియామకం, డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినా వాటిని పాటించడం చాలా ప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడం లేదు.చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యా నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000 నుండి రూ. 50,000 వరకు జరిమానా విధించేలా చట్టంలో నిబంధనలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యా హక్కు చట్టంలో ఉంది. కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. చట్టాన్ని ఉల్లంఘించే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా విద్యా వ్యవస్థను నడిపే దిశగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్- 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది.

సెక్షన్- 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం (%జూతీఱజుఖ్వ వసబఘ్‌ఱశీఅం%) 25% సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవేకాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడం లేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టినటువంటి బాధ్యత ఉంది. ఈ విధంగా చేసినట్లయితేనే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు.

# దేశద్రోహుల భరతం పట్టాలి



జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది.

మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది.ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు.ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హోటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢచార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది.ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

# పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ.



రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు,గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ డివిజన్ వేముకుంటా బస్తీలో సన్నబియ్యం లబ్దిదారులు బి.సునీత సుందర్ ఇంటికి రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్,జై బాపు జై భీమ్ జై సంవిధన్ అబ్సర్వర్ రమేష్ గుప్త ,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం అందరితో కలిసి చేశారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం ముగించుకుని లబ్దిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారి కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు సునీతని ఆరా తీశారు.హంస బియ్యం పంపిణీ చేసినపుడు అసలు తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇంటిల్లాలు సమాధానమిచ్చింది.ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే నని,అంతేకాదు సన్నాలను ప్రోత్సహిస్తూ రైతలకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని,గడిచిన సీజన్లో సన్నాలకు రూ.1.199 కోట్ల బోనస్‌ను రైతుల ఖాతాలో జమ చేసింది.దీంతో ప్రభుత్వ నిర్ణయాల పట్ల రైతులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.200 యూనిట్స్ ఉచిత కరెంట్,రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయని సీఎం రేవంత్ ఆరా తీశారు.ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగ పడుతుందని తులసమ్మ సంతోషం వ్యక్తం చేసింది, దేశంలోనే తొలిసారి రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉగాది సందర్భంగా ప్రారంభించిన విషయం తెలిసిందే.టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్లా సంజీవ్ రెడ్డి,శేరిలింగంపల్లి మైనార్టీ చైర్మన్ అజీం,మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి నియోజకవర్గ నాయకులు మహిపాల్ యాదవ్,మిరియాల రాఘవరావు,వీరేందర్ గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటి వెంకట్ రావు,డివిజన్ అధ్యక్షులు అలీ,బాష్పక్ యాదగిరి,మారేలా శ్రీనివాస్,జహంగీర్, డిసిసి ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్,రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్,విక్రమ్,పట్వారీ శశిధర్,యలమంచి ఉదయ్ కిరణ్,జావీద్,గౌస్,రామచందర్,కిట్టు,సంగమేష్,మునాఫాన్,రాము,రెహమాన్,అయాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరిగౌడ్,నితిన్ గౌడ్,నరేందర్ ముదిరాజ్,దుర్గేష్, ప్రవీణ్, నందు, దిలీప్, నర్సింగ్ రావు, సుస్మిత,శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు .చంద్రిక,బ్లాక్ ప్రెసిడెంట్లు భాగ్యలక్ష్మి,శ్రీదేవి,పార్వతి, లక్ష్మి,జయ,సుస్మిత,కవిత,శాంత,లలిత,దివ్య,అరుణ యాదవ్,కృష్ణ కుమారి,కృష్ణ వేణి,లక్ష్మీ దేవి,మేరీ, లోకేశ్వరి,లోకేశ్వరి, నాగలక్ష్మి,యోగేశ్వరి,రెడ్డి,అనిత,పార్వతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కనుక పాకిస్తాన్ కు బుద్ధి చెప్పారు..

## ఉప్పు పప్పు ఉండి ఉంటే ఏమి చేసేవారో...?

భారతదేశానికి దమ్ము ధైర్యం తెగువ ఉన్న ప్రధాన మంత్రి గా నరేంద్ర మోడీ ఉన్నందుకే ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పారని అదే గనక ఉప్పు ,పప్పులు దేశ ప్రధానిగా ఉండి ఉంటే వారేమి చేసేవారో ఊహించు కోవడానికినే కష్టం గా ఉన్న ఉందని నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి పార్టీ బాధ్యులు ఎల్లేని సుధాకర్ రావు అన్నారు.

పహల్గాం యుద్ధము లో పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలను విచ్చిన్నము చేస్తూ భారత దేశం లో ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్కు తగిన బుద్ధి చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలకు మద్దతు తెలుపుతూ యుద్ధము లో భారత దేశ సైనిక సమైక్య పాటవాన్ని, యుద్ధ రీతిలను, సైనిక సామర్థన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన సైనిక వీరులకు మద్దతు తెలుపుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో గురువారం రాత్రి" తీరంగ ర్యాలీని" నిర్వహించారు.

ఎల్లెని సుధాకర్ రావు నాయకత్వం లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు స్వచ్ఛంద సంస్థల వారు ప్రస్తుత మాజీ సైనిక ఉద్యోగులు, ప్రస్తుతం సైన్యంలో పనిచేస్తున్న ఉద్యోగులు కొల్లాపూర్ పట్టణం లోని ఆర్డిఓ కార్యాలయం ముందు నుండి భారత దేశ త్రివర్ణ పథకాలను చేతబట్టి ప హల్గాం యుద్ధం లో అమరులైన సైనికులను స్మరించుకుంటూ కొల్లాపూర్ పట్టణ వీధులలో ర్యాలీని నిర్వహిస్తూ అంబేద్కర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బిజెపి నాయకులు చేరుకున్నారు.

ఎన్టీఆర్ చౌరస్తాలో జరిగిన సమావేశం లో ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ దమ్ము ధైర్యం గట్స్ ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశానికి దక్కడం భారతీయులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని అన్నారు.



భారతదేశ సౌభాగ్యము నకు సమైక్యతకు ముప్పు కలిగించే విధము గా పాకిస్తాన్ దేశం భారత్ లో అమాయకులను చంపుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుండడం , భారతదేశంలోని వారిని మతాల పేరిట, వారి పిల్లల ముందు వారి భార్యల ముందు కిరాతకముగా అమానుషముగా చంపడానికి సహించలేని ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత దేశ త్రివిధ దళాల సైనికులతో పాకిస్తాన్లోని ఉగ్రసావరాలను తుద ముట్టిస్తూ ప్రపంచ దేశాలకు ముఖ్యం గా అమెరికా, రష్యా, చైనా ఒంటి దేశాలకు భారత దేశ సత్తా ఏమిటో ప్రధాని నరేంద్ర మోడీ తెలియజేశారని అన్నారు. కానీ అదే ఏ ఉప్పో, పప్పో భారతదేశానికి ప్రధానులై ఉండి ఉంటే ఆ సమర్థులు ఉగ్రవాదులకు ఎలాంటి సమాధానము చెప్పేవారో ఊహించు కోవడమే కష్టం గా ఉన్నదని ఆయన వ్యంగ్యం గా అన్నారు.

భారతదేశం లో ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రశాంతతకు భంగం కలిగించడానికి పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నదని అట్టి ఉగ్రవాదులను తుద ముట్టించటా నికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలకు అనుగుణము గా భారతదేశ వివిధ దళాల సైనికులు ప్రదర్శించిన యుద్ధ పాఠవాన్ని భారతదేశ ప్రజలందరూ సమర్థిస్తూ ప్రధానికి అండగా ఉంటూ సైనికుల కు ఆత్మస్థైరాలను కలుగజేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశం అంటే అల్లాటప్ప ఆషామాసి దేశము కాదని, ప్రశాంతము గా శాంతిని కోరుకునే భారతదేశం పైకి ఎవరైనా దండెత్తి వస్తె వారికి తగిన విధం గా బుద్ధి చెప్పి ఇంకొకసారి భారత దేశం పై దాడులు చేసినా భారతదేశం లో ఉగ్ర దాడులు చేసినా వారెంతటివారైనా వారికి తగిన బుద్ధి చెప్పేందుకు భారతదేశం మొత్తం సమైక్యం గా ఉంటుందని సైనికుల ధైర్యసాసాలను యుద్ధ నైపుణ్యాలను ప్రధాని నరేంద్ర మోడీ సింధూర్ ఆపరేషన్ ద్వారా ప్రపంచ దేశాలకు తెలియజేశారని ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. పహల్గాం దాడులకు ప్రేరేపితమైన పాకిస్తాన్ క తగిన బుద్ధి చెప్పిన భారతదేశం లోని త్రివిధ దళాల సైనికుల శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు ప్రపంచ ప్రజలందరికీ తెలుసునని, కానీ ఈ దేశం లో ఉంటూ పాకిస్తాన్ కు వంత పాడే కొంతమంది వ్యక్తులకు రాజకీయ పార్టీల నాయకులకు ప్రధాని తేగువ సామర్థలు భారతదేశ సైనిక శక్తి సామర్థ్యాలు త్వరలోనే తెలుస్తాయని ఎల్లేని సుధాకర్ రావు అన్నారు.

భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ తో తమకు చెప్పిన బుద్ధికి గుణపాటానికి కాకావికలమైన పాకిస్తాన్ దేశం భారతదేశంతో చర్చలు జరపాలని చూస్తున్నదని, అయితే భారతదేశం మాత్రం పివో కే పై, ఉగ్రవాదులను తుద ముట్టించడం పైననే చర్చలు జరుగుతు%శీ% దని, ఎప్పటికైనా పిఓకే భారతదేశానికే చెందుతుందని ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. ఒ కప్పుడు భారత దేశం లో జరిగిన వివిధ యుద్ధాలలో పాల్గొన్న కొల్లాపూర్ లోని మాజీ సైనికులను, సైనిక విభాగం లో చేసిన, ప్రస్తుతం పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగులను కొల్లాపూర్ లోని మాజీ సైనికుల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బాలస్వామి, కార్యదర్శి రంగినేని ప్రసాద్ నాయుడు ను సత్యం, నరేందర్ గౌడ్, ఈశ్వరయ్య, కృష్ణయ్య, బి.శ్రీను, మీనారెడ్డి, వెంకటేష్, నవీన్ గౌడ్ , కురుమయ్య, మంజుల, సీతారాం, ఖాజా, మహేష్ తదితరుల కు తిరంగా ర్యాలీ కార్యక్రమం లో యెల్లేని సుధాకర్ రావు బిజెపి నాయకులు శాలువాలు కప్పి వారిని ఉచిత రీతిన సన్మానించారు

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



హనుమన్ జయంతి సందర్భంగా గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో గల శ్రీ హనుమాన్ దేవాలయం జయప్రకాశ్ నగర్,మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సాంబశివరావు,బృందరావు,అంకరావు, సత్యం,రామకృష్ణ,వెంకటేష్,రవి ,అప్పలరాజు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షునిగా కరుణాకర్ నియామకం



జాతీయ మానవ హక్కుల కమిటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బురుజుకింది కరుణాకర్ నియమితులయ్యారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ యాసీన్, రాష్ట్ర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన జాతీయ కమిటీ నమ్మకాన్ని మమ్ము చేయకుండా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి మహిపాల్ , రాష్ట్ర కో కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా చైర్మన్ వినయ్ పవర్, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, రాజు, నరసింహాలు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి

### ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చొరవతో.. భూమి పూజ, శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, పిఆర్ ఏఈ సుగుణాకర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మాజీ సర్పంచ్ బేతమల వెంకన్న, గుండ గాని వెంకన్న, కార్యదర్శి సాయిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇకనైనా మేల్కోనాలి



హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది పసిపిల్లలతో సహా పదిహేడు మంది ప్రాణాలు అందులో కాలి బూడిదయ్యాయి. ఈ వార్త వినగానే మన గుండె ఎంత బరువెక్కిందో కదా? దేశంలో వేగంగా పెరుగుతున్న నగరాలు ఇలాంటి విపత్తులకు ఎందుకు నిలయంగా మారుతున్నాయి అనేది మనం తప్పకుండా ఆలోచించాల్సిన విషయం. ఇవి కేవలం అనుకోకుండా జరిగే ప్రమాదాలు అనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి మన నియంత్రణలో, వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగానే జరుగుతాయి. వీటి వెనుక చాలా కారణాలున్నాయి. భవన నిర్మాణ నిబంధనలు సరిగా పాటించకపోవడం, మౌలిక సదుపాయాల కొరత, అజాగ్రత్త, బాధ్యతారాహిత్యం ఇవన్నీ కలిసి ఒక విషాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఇలాంటి విపత్తులనుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు కాలిపోతున్నాయో లోతుగా అర్థం చేసుకోవాలి. మనం భవనాలను ఎలా కడుతున్నామో, ఎలా వాటిని పర్యవేక్షిస్తున్నామో, వాటిలో ఎలా నివసిస్తున్నామో అనే దానిపై సమూల మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మంటలు అంటుకోవడానికి కారణాలు చూస్తే సాధారణంగా మనకు ముందుగా వినిపించేవి ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌లు.పాతబడిపోయిన వైరింగ్, సరిగా నిర్వహించని విద్యుత్ వ్యవస్థలు, అవసరానికిమించి భారం మోస్తున్న సర్క్యూట్లు, నాణ్యతలేని వైర్లు, శిక్షణలేని వ్యక్తులు చేసే మరమ్మతులు. ఇవన్నీ షార్ట్ సర్క్యూట్లకు దారితీస్తాయి. మనం ఉండే ఇంట్లో పనిచేసే చోట ఎలక్ట్రికల్ వైరింగ్ ఎలా ఉంది?ఎప్పుడైనా తనిఖీ చేయించామా? ఈ చిన్న విషయాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి. అలాగే వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, పాడైపోయిన రెగ్యులేటర్లు లేదా గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే వస్తువులను –పెయింట్స్, ప్లాస్టిక్, రసాయనాలు వంటివి %–% జాగ్రత్త లేకుండా ఇంట్లోనో, దుకాణాల్లోనో నిల్వచేయడం చాలా ప్రమాదం. వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సిగరెట్లు తాగేటప్పుడు నిర్లక్ష్యంగా ఉండటం వంటి చిన్నచిన్న పొరపాట్లు కూడా క్షణాల్లో పెద్ద మంటలకు కారణమవుతాయి.మన నగరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయి. కానీ ఆ పెరుగుదల ప్రణాళికాబద్ధంగా లేదు. దీనివల్ల జనసాంద్రత విపరీతంగా పెరిగిన్నది. కింది అంతస్తులో దుకాణాలు, పైన నివాసాలు ఉండే భవనాలు మనం చూస్తేనే ఉన్నాం. వీటిలో ఒకదానికొకటి అంటుకునే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా పాత నగరాలలోని ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలు, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి, రెస్క్యూ సిబ్బంది పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. అక్రమ నిర్మాణాల సంగతి చెప్పనక్కర్లేదు. అవి అత్యవసర మార్గాలను మూసివేస్తాయి. భవనాలను మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగినప్పుడు బయటపడటం కష్టమవుతుంది. మనకు అగ్ని భద్రతా నియమాలు లేవా? అంటే ఉన్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్ వంటివి, రాష్ట్రాల అగ్నిమాపక చట్టాలు భవనాలను ఎలా కట్టాలో, ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో చెబుతాయి.కానీ వీటి అమలులో తీవ్రమైన లోపాలున్నాయి అనేది ఒప్పుకోవాల్సిన నిజం. తనిఖీలు చేసే అధికారులు సరిపోవడం లేదు. వారికి అవసరమైన ఆధునిక పరికరాలు లేవు. అనుమతులు, తనిఖీల ప్రక్రియ చాలా జాప్యంతో కూడుకున్నది లేదా అవినీతికి తావు ఇస్తుంది. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. జరిమానాలు అంత ఎక్కువగా ఉండవు, కేసులు నెమ్మదిగా నడుస్తాయి. తప్పనిసరిగా ఉండాల్సిన ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు లేకుండానే అనేక భవనాలు పనిచేస్తున్నాయి. భవనాలను కట్టే కొందరు వ్యక్తులు ఖర్చు తగ్గించుకోవడానికి నిబంధనలను పాటించరు. భద్రత కంటే డబ్బుకే ప్రాధాన్యత ఇస్తారు. ఇంకా చెప్పాలంటే భద్రత పట్ల నిర్లక్ష్యం అనేది ఒక సంస్కృతిగా మారిపోయింది. భవనాలలోనివసించే వారికి, పనిచేసే వారికి అగ్నిప్రమాదం వస్తే ఏం చేయాలో, అత్యవసర మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. అగ్నిప్రమాద పరికరాలు ఉన్నా ఎలా వాడాలో తెలీదు. రెగ్యులర్ ఫైర్ డ్రిల్స్ ప్రైవేట్ భవనాలలో చాలా అరుదు. ప్రభుత్వాలు, అధికారులు, భవనాల యజమానులు, అందులో నివసించే ప్రజలు అందరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి. ముందుగా చట్టాలను కఠినంగా అమలు చేయాలి. కేవలం చట్టాలు ఉండటం కాదు, వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయాలి. ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇరుకైన ప్రదేశాలకు వెళ్లగలిగే చిన్న ఫైర్ టెండర్లు వంటివి వారికి అందించాలి.యజమానులు, నిర్వాహకులు తమ భవనాలలో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించే బాధ్యతను తీసుకోవాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, నిర్వహణ చేయించాలి. అగ్ని ప్రమాదం వస్తే ఎలా వ్యవహరించాలో అక్కడ నివసించే వారికి, పనిచేసే వారికి శిక్షణ ఇవ్వాలి. భద్రతా లోపాలు కనిపిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలి. అభివృద్ధి చెందుతున్నామని సంతోషిస్తున్నాం కానీ, భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఇలాంటి ప్రాణ నష్టం జరుగుతుంది. అగ్ని భద్రత అనేది ఎవరో ఒకరి బాధ్యత కాదు, మనందరి బాధ్యత. అవగాహన ఉంది, నియమాలు ఉన్నాయి, కానీ అమలు చేయడంలోనే సమస్య ఉంది. బాధ్యత తీసుకోవాలి, కలిసి పనిచేయాలి. అప్పుడే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఆపగలం. మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మనం మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలోనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.

కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది. ఆకులు, అలములు తినకుండా. పూవుల్లో ఉండే మకరందాన్నే తాగుతుంది. ప్రకృతి ధర్మానికి కట్టుబడి గ్రుడ్లు పెట్టిన మరుక్షణం ఈ సంసార జగత్తులో చిక్కుకోక మరణిస్తుంది. అదీ తపస్సు ఇచ్చే ప్రతిఫలం. అలాగే తపస్సిద్ధి పొందిన మానవుడు ఈ సంసార లంపటంలో చిక్కుకోకుండా భగవన్నామామృత పానంతో తరిస్తాడు




**మేషం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**వృషభం**

తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**మిథునం**

రుణప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉండకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. స్త్రీలకు స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది.

**కర్కాటకం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనంవహించక తప్పదు.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా ఉండటం మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అనారోగ్య బాధలు ఉండవు.

**తుల**

ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**వృశ్చికం**

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు.

**ధనుస్సు**

కుటుంబమంతా సంతోషంగా ఉంటారు. గతంలో వాయిదావేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుంది. స్థిరనివాసం ఉంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

**మకరం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**కుంభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మీనం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?



గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం – ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవును నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు – శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?






పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట.త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?

%పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ ఈ ఆలయం కొలువుతీరి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ ఆలయానికి ఆ ప్రాంతంలో ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా రాకపోతే ఆలయ ప్రాంగణంలో ఉండే తేనెటీగలు కుట్టి తరిమేస్తాయని భక్తులు ఇక్కడ ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో మార్లు అక్కడ జరిగిందట. అందుకే భక్తులు ఈ ఆలయానికి వచ్చేటప్పుడు ఎంతో నిష్టగా, త్రికరణ శుద్ధిగా వచ్చి ఆ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇంతకు ఆ ఆలయం ఏంటో%శా%. ఆ ఆలయంలో కొలువుతీరిన దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే%శా% ఈ కథనం చదివేయండి..!

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం భారీగా తరలి వస్తారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇక్కడ కొలువైన దేవుడిని సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని భక్తులు భావిస్తారు. శ్రీమహావిష్ణు రూపం ఇక్కడ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి రూపంలో వెలసినట్లుగా ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తుంటారు. కానీ ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా లేకపోతే ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఉన్న తేనెటీగలు వారిని కుట్టి ఆలయ ఆవరణలో నుంచి తరిమేస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో సార్లు నిరూపితమైందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతారు.

తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసేటప్పుడు గోవింద గోవింద అంటూ నామస్మరణ చేస్తే ఆ తేనెటీగలు కుట్టవని భక్తులు నమ్ముతారు. అలాగే తేనెటీగలు కుట్టే సమయంలో ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండంలో దిగడం వల్ల కూడా తేనెటీగలు కుట్టవని భక్తులు చెబుతారు. ప్రతి వేసవికాలంలో ఇక్కడ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. స్వామివారికి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రతి శనివారం ఈ ఆలయం తెరచి ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఆలయం ఉండడంతో మిగతా రోజుల్లో భక్తులకు అధికారులు అనుమతి ఇవ్వరు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ దర్శనానికి భక్తులకు అనుమతి ఉండదు. ఈ ఆలయానికి గిద్దలూరు నుంచి అంబవరం, వెలుపల్లి గ్రామాల మీదుగా జేపీ చెరువు గ్రామానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామం మీదుగా కూడా జేపీ చెరువు గ్రామానికి వెళ్ళవచ్చు. ప్రతి శనివారం భక్తులు ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు కూడా నడుపుతుంది.